ప్రజాశక్తి

బుధవారం 19 జులై 2023 8 పేజీలు

ప్రకాశం

బాపట్ల

బహిరంగ సభలో పార్టీ జిల్లా నేతలతో తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్

జిల్లా అభివృద్ధిపై చర్చకు సిద్ధమా?

- జిల్లాకు సిఎం చేసిందేమీ లేదు..
- మోటార్లకు మీటర్లు పెడితే పగలగొట్టండి..
- బహిరంగ సభలో నారా లోకేష్

5లో

బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన

ప్రజాశక్తి-హనుమంతునిపాడు

వేములపాడు సచివాలయ పరిధిలోని మహమ్మదాపురం జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాలలో బాల్యవివాహాల నివారణపై అవగాహన సదస్సు నిర్వహించారు. గ్రామ సచివాలయ బాల్యవివాహల నిరోధక కమిటీ సహకారంతో మండల న్యాయ సేవాధికార సంస్థ, ఎస్‌బి సిసి సెల్, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో విద్య, ఆరోగ్యం, బాలికా వికాసం, గుడ్ టచ్ బ్యాడ్ టచ్, బాల్య వివాహాల నిషేధ చట్టం 2006, బాల కార్మిక నిషేధ చట్టం, ఫోక్సో చట్టం 2012పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బి సిసి సెల్ జిల్లా కోఆర్డినేటర్ కిరణ్‌కుమార్, పాఠశాల ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయురాలు కె. నాగమణి , మహిళా పోలీస్ బాలరంగమ్మ, ఎఎన్‌ఎం కష్ణ కుమారి, సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ రాజ్యలక్ష్మి, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ప్రతినిధి రమేష్ బాబు, బిటిఎఫ్ రాష్ట్ర నాయకులు దద్దాల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

IN THE COURT OF ADDITIONAL SENIOR CIVIL JUDGE, NARASARAOPET
I.A. No. 354/2023 in HMOP No. 106/2021

Between :
Paleti Mrunalini .... Petitioner
And
Paleti Prem Chand ... Respondent

Respondent Address :
Paleti Prem Chand, S/o Nageswara Rao, Door No. 1-27, Paleti vari Veedhi, Karamchedu Post and Mandal, Bapatla District

పై నెంబరులో పిటీషనర్ రెస్పాండెంట్ మీద విడాకులు దావా వేసియున్నారు. మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపినా సదరు నోటీసును తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నందున పై శ్రీ కోర్టువారు ది. 25-7-2023న ఉదయం 10-30 గం.లకు నీవు స్వయంగా గానీ, లేదా మీ న్యాయవాది ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలియపరచవలెనని ఆర్డరు వేసియున్నారు. అట్లు కాని యెడల మీ పరోక్షమున దావా తీర్మానము చేయగలరని తెలియజేయబడినది.

(శ్రీ కోర్టువారి అనుమతితో)

నరసరావుపేట.
తేది: 19-7-2023

ఇట్లు
పఠాన్ నూర్ అహ్మద్,
పిటీషనరు తరపు న్యాయవాది,
సెల్ : **9703877597**

మహారాజశ్రీ
మార్కాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఐ.ఎ.నెం: 219/2021
ఓ.ఎస్.నెం: 67/2015

మారూరి రామలింగారెడ్డి ..... వాది/ పిటీషనర్
వర్సెస్
ఇండ్లా వెంకటనారాయణరెడ్డి మరియు ఇతరులు
... ప్రతివాదులు/రెస్పాండెంట్లు

ఆర్.2.
టమటం విష్ణువర్ధన్‌రెడ్డి
తండ్రి: వెంకటేశ్వరరెడ్డి
ఇంటి నెం: 1-61, పచ్చర్ల వెంకటాపురం గ్రామం,
బేస్తవారిపేట మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు ఐ.ఎ.లో పిటీషన్ దాఖలు చేసినందున ఇందు విషయమై నీకు ఆక్షేపణలు ఉన్న యెడల తేదీ: 21-07-2023న వాయిదా వేసి యున్నారు. ఆ రోజు ఉదయం 10:30 గంటలకు పై కోర్టు వారి ఎదుట స్వయముగా లేదా వకీలు ద్వారా హాజరై నీ ఆక్షేపణలు తెలియజేయని యెడల నీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని ఖండితముగా తెలియజేయడమైనది.

(కోర్టు వారి అనుమతితో)

వాయిదా: **21-07-2023**

ఎంవి.రామిరెడ్డి
పిటీషనర్ తరపు అడ్వకేట్
మార్కాపురం, ప్రకాశం జిల్లా.

తక్కువ ప్రీమియంతో అధిక బోనస్

మార్కాపురం : తక్కువ ప్రిమియంతో ఎక్కువ బోనస్ లభించే పథకాలు తపాలా శాఖలో ఉన్నట్లు మార్కాపురం పోస్టల్ సూపరింటెండెంట్ కె.శ్రీనివాసులు తెలిపారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో తపాలా శాఖ జిడిఎస్ సిబ్బందితో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రస్తుతం ఆకర్షణీయమైన స్కీములతో ప్రజలకు మేలు జరగడంతో పాటు సంస్థ అభివద్ధి చెందుతుందని చెప్పారు. ప. పేపర్ లెస్ ట్రాన్స్‌సెక్షన్ ఐపిపిబి సేవల గురించి అవగాహన కల్పించారు.

పేపరు ప్రకటన
మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.ఎస్.నెం.470/2022

షేక్.పీరావలి ..... వాది
ఎదిరి
ఇల్లూరి ప్రసాద్ అలియాస్ రంగప్రసాద్ ....ప్రతివాది
టు,
ఇల్లూరి ప్రసాద్ అలియాస్ రంగప్రసాద్
తండ్రి : రాధక్రిష్ణ, వయస్సు సుమారు :38సం॥లు,
హిందూ, బేల్దారు, నివాసం : బురుజుపల్లె గ్రామం,
గిద్దలూరు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాలోని వాది దావా పరిహారం రాగోరి నీపై పై దావాను దాఖలు చేసినందున సదరు దావాలో నీవు పై కోర్టులో హాజరై నీ ఆక్షేపణలు తెలుపుటకు వాయిదా తేది: 01-08-2023వ తేదిన యున్నది. నీవు వాయిదా రోజు ఉదయం 10:30 ని॥లకు నీవు స్వయంగా గాని లేదా నీ వకీలు గారి ద్వారా గాని నీవు పై కోర్టులో హాజరై నీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది. లేనిచో నీ పరోక్షమందు దావాను విమర్శించి తీర్మానించబడును.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వు మేరకు //

గిద్దలూరు **కుమారి ఎం.హజరాంబి**
తేది: 18-07-2023 వాది తరుపు అడ్వకేట్
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.
సెల్ నెం.**9849269526**

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S.NO 268/2021

కొళ్ళి విజయలక్ష్మి .... పిటిషనర్/వాది
ఎదిరి
ప్రత్తిపాటి నిర్గుణరావు ... రెస్పాండెంట్/ప్రతివాది

ప్రతివాది వివరములు
ప్రత్తిపాటి నిర్గుణరావు తండ్రి వీరయ్య,
వయస్సు 63 సంవత్సరాలు,
బి.యస్.యన్.యల్. రిటైర్డ్ ఉద్యోగి,
ఇ.నెం. 8-17-134/4, 8వ వార్డు,
పాములపల్లె రోడ్డు,గిద్దలూరు టౌన్,
గిద్దలూరు మండలం, ప్రకాశం జిల్లా.

పై దావాలో అనగా O.S.No.268/2021 పైన కనబర్చిన అడ్రస్ కు సదరు దావాలో కోర్టు వారు ఎన్ని పర్యాయములు సమన్లు పంపిన మీరు తీసుకొనక కాలయాపన చేస్తున్నందున సదరు దావాలో నీ పై కోర్టు వారు 21-07-2023వ తేదీన వాయిదా వేసియున్నారు. కావున మీరు పైన తేదీన ఉదయం గం 10.30 నిమిషాలకు మీరు స్వయముగా గానీ లేదా మీ వకీలు ద్వారా గానీ కోర్టుకు హాజరయ్యి మీ ఆక్షేపణలు ఉన్న యెడల పైన తేదీన తెలియజేసు కొనవలెను. అట్లు తప్పిన యెడల మీ పై కోర్టు వారు సదరు పిటిషన్‌ను పరోక్షంగా విమర్శించి తీర్మా నించెదరని ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
దాసరి సంగీతరావు,
వాది తరుపు న్యాయవాది,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.
ఆంధ్ర ప్రదేశ్
సెల్ నెం. **9849832808**

21నుంచి ఇంటింటి సర్వే

ప్రజాశక్తి-కొండపి

ఈ నెల 21 నుంచి వచ్చే నెల 21 వరకూ బిఎల్‌ఒలు ఇంటింటి సర్వే నిర్వహించనున్నట్లు ఇఆర్‌ఒ బి.నారద ముని తెలిపారు. ఈ సర్వేకు అన్ని రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని ఆయన కోరారు. తహశీల్దారు కార్యాలయంలో వివిధ రాజకీయ నాయకులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్లు, రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S.NO 315/2021

కొళ్ళి విజయలక్ష్మి ..పిటిషనర్/వాది
ఎదిరి
ప్రత్తిపాటి వీరేంద్ర కిరణ్ బాలాజీ సాయి
...రెస్పాండెంట్/ప్రతివాది

ప్రతివాది వివరములు
ప్రత్తిపాటి వీరేంద్ర కిరణ్ బాలాజీ సాయి
తండ్రి నిర్గుణరావు, వయస్సు 32 సంవత్సరాలు,
ప్రయివేటు ఉద్యోగి, ఇ.నెం. 8-17-134/4,
8వ వార్డు,పాములపల్లె రోడ్డు, గిద్దలూరు టౌన్,
గిద్దలూరు మండలం, ప్రకాశం జిల్లా.

పై దావాలో అనగా O.S.No.315/2021 పైన కనబర్చిన అడ్రస్ కు సదరు దావాలో కోర్టు వారు ఎన్ని పర్యాయములు సమన్లు పంపిన మీరు తీసుకొనక కాలయాపన చేస్తున్నందున సదరు దావాలో నీ పై కోర్టు వారు 03-08-2023వ తేదీన వాయిదా వేసియున్నారు. కావున మీరు పైన తేదీన ఉదయం గం 10.30 నిమిషాలకు మీరు స్వయముగా గానీ లేదా మీ వకీలు ద్వారా గానీ కోర్టుకు హాజరయ్యి మీ ఆక్షేపణలు ఉన్న యెడల పైన తేదీన తెలియజేసు కొనవలెను. అట్లు తప్పిన యెడల మీ పై కోర్టువారు సదరు పిటిషన్ ను పరోక్షంగా విమర్శించి తీర్మానించెదరని ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
దాసరి సంగీతరావు,
వాది తరుపు న్యాయవాది,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.
ఆంధ్ర ప్రదేశ్
సెల్ నెం. **9849832808**

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A.NO 509/2021
IN
O.S.NO 315/2021

కొళ్ళి విజయలక్ష్మి ....పిటిషనర్/వాది
ఎదిరి
ప్రత్తిపాటి వీరేంద్ర కిరణ్ బాలాజీ సాయి
.. రెస్పాండెంట్ / ప్రతివాది

ప్రతివాది వివరములు
ప్రత్తిపాటి వీరేంద్ర కిరణ్ బాలాజీ సాయి
తండ్రి నిర్గుణరావు, వయస్సు 32 సంవత్సరాలు,
ప్రయివేటు ఉద్యోగి, ఇ.నెం. 8-17-134/4,
8వ వార్డు, పాములపల్లె రోడ్డు, గిద్దలూరు టౌన్,
గిద్దలూరు మండలం, ప్రకాశం జిల్లా.

పై I.A.NO అనగా 509/2021 IN O.S.NO.315/2021 పైన కనబర్చిన అడ్రస్ కు సదరు I.A. లో కోర్టు వారు ఎన్ని పర్యాయములు సమన్లు పంపిన మీరు తీసుకొనక కాలయాపన చేస్తున్నందున సదరు I.A. లో నీ పై కోర్టు వారు 03-08-2023వ తేదీన వాయిదా వేసియున్నారు. కావున మీరు పైన తేదీన ఉదయం గం 10.30 నిమిషాలకు మీరు స్వయముగా గానీ లేదా మీ వకీలు ద్వారా గానీ కోర్టుకు హాజరయ్యి మీ ఆక్షేపణలు ఉన్న యెడల పైన తేదీన తెలియజేసుకొనవలెను. అట్లు తప్పిన యెడల మీ పై కోర్టువారు సదరు పిటిషన్ ను పరోక్షంగా విమర్శించి తీర్మానించెదరని ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
దాసరి సంగీతరావు,
వాది తరుపు న్యాయవాది,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.
ఆంధ్ర ప్రదేశ్
సెల్ నెం. **9849832808**

CHANGE OF NAME

I, **THUMMALAKUNTA SHYAMALA**, Spouse of Service No: **10329707W**, Rank: **NK**, Name: **THUMMALAKUNTA VENKATESWARLU** of 125 Inf BN (TA) The Guards, C/o 56 APO hereby Stated that my name was wrongly entered in my husband's service document's as **T SHYAMALA** to **THUMMALAKUNTA SHYAMALA** vide affidavit Notary, before **Sri. Shaik Yasin Basha**, Giddalur, Regd No. 272/2012 and Affidavit No. **12AB 521397** Public Notary on Dated: **13-07-2023**.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A.NO 443/2021
IN
O.S.NO 268/2021

కొళ్ళి విజయలక్ష్మి .....పిటిషనర్/వాది
ఎదిరి
ప్రత్తిపాటి నిర్గుణరావు ....రెస్పాండెంట్ / ప్రతివాది

ప్రతివాది వివరములు
ప్రత్తిపాటి నిర్గుణరావు తండ్రి వీరయ్య,
వయస్సు 63 సంవత్సరాలు,
బి.యస్.యన్.యల్. రిటైర్డ్ ఉద్యోగి,
ఇ.నెం. 8-17-134/4, 8వ వార్డు,
పాములపల్లె రోడ్డు,గిద్దలూరు టౌన్,
గిద్దలూరు మండలం, ప్రకాశం జిల్లా.

పై I.A.NO అనగా 443/2021 IN O.S.NO.268/2021 పైన కనబర్చిన అడ్రస్ కు సదరు I.A. లో కోర్టు వారు ఎన్ని పర్యాయములు సమన్లు పంపిన మీరు తీసుకొనక కాలయాపన చేస్తున్నందున సదరు I.A. లో నీ పై కోర్టు వారు 21-07-2023వ తేదీన వాయిదా వేసియున్నారు. కావున మీరు పైన తేదీన ఉదయం గం 10.30 నిమిషాలకు మీరు స్వయముగా గానీ లేదా మీ వకీలు ద్వారా గానీ కోర్టుకు హాజరయ్యి మీ ఆక్షేపణలు ఉన్న యెడల పైన తేదీన తెలియజేసుకొనవలెను. అట్లు తప్పిన యెడల మీ పై కోర్టువారు సదరు పిటిషన్ ను పరోక్షంగా విమర్శించి తీర్మానించెదరని ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
దాసరి సంగీతరావు,
వాది తరుపు న్యాయవాది,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.
ఆంధ్ర ప్రదేశ్
సెల్ నెం. **9849832808**

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S.NO 279/2021

కొళ్ళి విజయలక్ష్మి ....పిటిషనర్/వాది
ఎదిరి
ప్రత్తిపాటి నిర్గుణరావు ...రెస్పాండెంట్/ప్రతివాది

ప్రతివాది వివరములు
ప్రత్తిపాటి నిర్గుణరావు తండ్రి వీరయ్య,
వయస్సు 63 సంవత్సరాలు, బి.యస్.యన్.యల్.
రిటైర్డ్ ఉద్యోగి,ఇ.నెం. 8-17-134/4,
8వ వార్డు, పాములపల్లె రోడ్డు,గిద్దలూరు టౌన్,
గిద్దలూరు మండలం, ప్రకాశం జిల్లా.

పై దావాలో అనగా O.S.No.279/2021 పైన కనబర్చిన అడ్రస్ కు సదరు దావాలో కోర్టు వారు ఎన్ని పర్యాయములు సమన్లు పంపిన మీరు తీసుకొనక కాలయాపన చేస్తున్నందున సదరు దావాలో నీ పై కోర్టు వారు 01-08-2023వ తేదీన వాయిదా వేసియున్నారు. కావున మీరు పైన తేదీన ఉదయం గం 10.30 నిమిషాలకు మీరు స్వయముగా గానీ లేదా మీ వకీలు ద్వారా గానీ కోర్టుకు హాజరయ్యి మీ ఆక్షేపణలు ఉన్న యెడల పైన తేదీన తెలియజేసు కొనవలెను. అట్లు తప్పిన యెడల మీ పై కోర్టువారు సదరు పిటిషన్ ను పరోక్షంగా విమర్శించి తీర్మానించెదరని ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
దాసరి సంగీతరావు,
వాది తరుపు న్యాయవాది,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.
ఆంధ్ర ప్రదేశ్
సెల్ నెం. **9849832808**

CHANGE OF NAME

I, SEGU PANDU RANGAIAH (OLD NAME) S/o BALA SESHAIAH residing at H.No. 10-361, Kasthuribai street, Markapur-523316, Prakasam t, A.P. India. I changed my name to SEGU PANDU RANGA RAO (NEW NAME), Henceforth, I will be known as SEGU PANDU RANGA RAO.

పాస్‌పోర్ట్ పోయినది

పల్లపోలు ధనలక్ష్మి తండ్రి సుబ్బారెడ్డి, హెచ్ బి కాలనీ,మామిడిపాలెం, ఒంగోలు అను నాకు చెందిన పాస్ పోర్ట్ నెంబర్ H3425041/6-04-2009న పొందియున్నాను. ఈ క్రమములో ఇంటి నుండి బస్ స్టాండ్ కు వెళుతుండగా మార్గ మధ్యలో 02-07-2023 పోయింది. దొరికిన వారు ఈ క్రింది ఫోన్ నెంబర్లు 9505405555, 980944 5555 కు తెలియజేయగలరు.

మహారాజశ్రీ పొదిలి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.ఎస్.నెం:59/2021

వాకా అంజిరెడ్డి ...వాది
వర్సెస్
మేడా రామప్రతాప్ ...ప్రతివాది
టు,
మేడా రామప్రతాప్, వయసు 55 సంవత్సరాలు,
తండ్రి సత్యనారాయణ, వ్యాపారం,
వాసవి అపార్టుమెంట్స్, రథంరోడ్,
పొదిలి మండలం, ప్రకాశం జిల్లా.

దావా సమను

పై నెంబరు వాది దావా ప్రాంసరీ నోట్ల పరిహారమును రాబట్టే నిమిత్తం డిక్రీ కోరి నీ మీద దావాను పై వారి కోర్టులో దాఖలు చేయగా ప్రతివాది అయిన మీకు దావా సమను జారీ నిమిత్తము తేదీ : 21-07-2023 నకు వాయిదా కలదు. సదరు తేదీన మీరు ఉదయం గం 10:30 ని.లకు పై వారి కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపవలసినది. లేని యెడల మీ పరోక్షమందు దావా తీర్మానం చేయుదరని తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా తేదీ : 21-07-2023

పొదిలి ఇట్లు
తేది18-07-2023 **ముల్లా ఖాదర్‌వలి,**
వాది తరుపు అడ్వకేట్,
పొదిలి, ప్రకాశం జిల్లా.
సెల్ :**9704764886.**

మహారాజశ్రీ
మార్కాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఐ.ఎ.నెం:1204/2021
ఓ.ఎస్.నెం:215/2021

యక్కలి శ్రీనివాసులు .....వాది/ పిటీషనర్
వర్సెస్
దుగ్గెంపూడి వెంకటరెడ్డి Died by LRs
దుగ్గెంపూడి సరస్వతి
మరియు ఇతరులు ....రెస్పాండెంట్లు/ ప్రతివాదులు
ఆర్-5.అడ్రసు
టు,
జమ్ములదిన్నె లక్ష్మీదేవి
తండ్రి: లేట్ వెంకటరెడ్డి
భర్త: రంగారెడ్డి, హిందూ, గృహిణి,
నివాసం: ఎర్రబాలెం గ్రామం, కంభం మండలం,
ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాలోని ప్రతివాది యగు దుగ్గెంపూడి వెంకటరెడ్డి దావా పెండింగ్ కాలంలో చనిపోయిన మీదట నీవు ఆయన కుమార్తె అయినందున నిన్ను అతని వారసురాలిగా చేర్చు నిమిత్తంపై నెంబరు పిటీషనర్ అర్జీ దాఖలు చేసినందున నీవు పై కోర్టు వారి ఎదుట హాజరై నీ అభ్యంతరములు తెలుపుకొనుటకు 02-08-2023వ తేదీన వాయిదా వేయడమైనది. కావున నీవు స్వయముగా గానీ, లేదా వకీలు ద్వారా గానీ పై తేదీన ఉదయం 10:30 గంటలకు పై కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనని యెడల మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందు మూలముగా గ్రహించవలెను.

// కోర్టు వారి అనుమతితో //

వాయిదా: **02-08-2023**

గుమ్మా వెలుగొండయ్య
పిటీషనర్ తరపు అడ్వకేట్
మార్కాపురం, ప్రకాశం జిల్లా.

బాలుడిని కబళించిన ఆటో

వాహనం నుంచి జారిపడి మృతి
పాఠశాల నుంచి తిరిగొస్తుండగా ఘటన
కన్నీరు మున్నీరవుతున్న తల్లిదండ్రులు

ప్రజాశక్తి-బల్లికురవ రూరల్

అప్పటివరకు తోటి విద్యార్థులతో స్కూల్లో ఆడుతూ పాడుతూ గడిపి ఇంటికి వెళుతున్న తరుణంలో ఆటో రూపంలో చిన్నారిని మృత్యువు కబళించిన ఘటన మండలంలో జరిగింది. ఆటో కిందపడి బాలుడు(9) మృతి చెందడంతో బాలుడి తల్లిదండ్రులు తల్లడిల్లిపోతున్నారు. ఈ సంఘటన మంగళవారం కొణిదెన గ్రామంలో జరిగింది. ఎస్ఐ వేమన తెలిపిన వివరాల మేరకు.. కొణిదెన ఎస్‌సి కాలనీకి చెందిన బండి జగన్నాథం, భవాని దంపతులకు ఐదుగురు సంతానం. సుకన్య, సుజిని, సుప్రజ, భార్గవి నలుగురు కుమార్తెలు కాగా ఒక కొడుకు బండి సుప్రీం సంతానం. తొమ్మిది సంవత్సరాల ఈ బాలుడు మూడో తరగతి చదువుతున్నాడు. బాలుడు సుప్రీం రోజు లాగా స్కూలుకి వెళ్లాడు. సాయంత్రం ఇంటికి వచ్చే మార్గంలో అటువైపు నుంచి ఐరన్ షీట్లు వేసుకుని వస్తున్న మూడు చక్రాల అప్పి ఆటో ఎక్కి వస్తున్నాడు. ఈ క్రమంలో ప్రమాద వశాత్తూ ఆటోలో నుంచి జారి కింద పడిపోవడంతో బాలుడి తల మీదగా ఆటో ఎక్కింది. ఈ ప్రమాదంలో బండి సుప్రీం అక్కడకక్కడే మృతి చెందాడు. బండి జగన్నాథం, భవానికి నలుగురు కుమార్తెల తర్వాత పుట్టిన ఏకైక మగ పిల్లవాడని ఎంతో అల్లారు ముద్దుగా చూసుకుంటూ ఉన్నారు. ఉదయం స్కూలుకు వెళ్లి సాయంత్రం ఇలా విగతజీవిగా రావడంతో తల్లిదండ్రులు శోక సముద్రంలో మునిగిపోయారు. ప్రమాదానికి కారణమైన ఆటో డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం మార్టూరు ప్రభుత్వ ఆసుపత్రికి మృతదేహాన్ని తరలించారు.

మృతిచెందిన బాలుడు.. మృతదేహం వద్ద సొమ్మసిల్లి పడిపోయిన తల్లి

గాయపడిన వెంకటేశ్వర్లు, వీరమ్మ

అదుపు తప్పి కారు బోల్తా

ముగ్గురికి తీవ్ర గాయాలు.. ఒకరి పరిస్థితి విషమం

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

గాయపడిన శ్రీనివాసులు

అదుపు తప్పి ఎదురుగా వస్తున్న మరో వాహనాన్ని ఢీకొట్టి కారు పల్టీలు కొట్టడంతో ముగ్గురికి తీవ్ర గాయాలైన సంఘటన మంగళవారం మండలం లోని తుమ్మలబైలు, చింతల గ్రామాల మధ్య జరిగింది. బాధితుల కథనం ప్రకారం.. యర్రగొండపాలేనికి చెందిన మల్లా వెంకటేశ్వర్లు, పల్లెబోయిన శ్రీనివాసులు, వీరమ్మ కుటుంబ సభ్యులతో శ్రీశైలం వెళ్లి దర్శనం చేసుకొని తిరిగి యర్రగొండపాలెం బయలుదేరారు. అయితే తుమ్మలబైలు, చింతల గ్రామాల మధ్యకు వచ్చేసరికి కారు అదుపు తప్పి వేరే వాహనాన్ని ఢీకొని పల్టీలు కొట్టింది. దీంతో మల్లా వెంకటేశ్వర్లు, పల్లెబోయిన శ్రీనివాసులు, వీరమ్మలకు తీవ్ర గాయాలయ్యాయి. వారిని ఒక ప్రైవేటు వాహనంలో దోర్నాల ప్రభుత్వ వైద్యశాలలో చేర్పించారు. ప్రాథమిక చికిత్సల అనంతరం మల్లా వెంకటేశ్వర్లును మెరుగైన చికిత్సల కోసం మార్కాపురం వంద పడకల వైద్యశాలకు తరలించారు. ఎస్ఐ అంకమరావు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

వ్యక్తి ఆత్మహత్య

ప్రజాశక్తి-ఇంకొల్లు రూరల్

అన్నంబొట్లవారిపాలెం గ్రామానికి చెందిన బొబ్బేపల్లి లక్ష్మీనారాయణ మద్యంలో గడ్డి మందు కలుపుకొని తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. లక్ష్మీనారాయణ భార్య, కుమారుడు ఉన్నప్పటికీ, ప్రస్తుతం ఇంట్లో ఒంటరిగా ఉండాల్సి వస్తోందని మనస్తాపానికి గురై మద్యంలో గడ్డి మందు కలుపుకొని తాగి, అనంతరం తన బంధువులకు తెలిపాడు. బంధువులు గుంటూరు హాస్పిటల్‌కు తీసుకొని వెళుతుండగా మార్గమధ్యంలో చనిపోయినట్లు నిర్ధారించారు. మృతుని కుమారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పర్చూరు ఎస్ఐ చెంచు ప్రసాదు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

జూదరుల అరెస్టు

ప్రజాశక్తి-కంభం రూరల్

కంభం మండలం జంగంగుంట్ల-కాకర్ల వెళ్లే రోడ్డులో పొలాల్లో పేకాట ఆడుతున్న నలుగురిని ఎస్ఐ వి నాగమల్లేశ్వరరావు మంగళవారం తన సిబ్బందితో కలిసి అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద ఉన్న రూ.3,610/- రూపాయలు స్వాధీనం చేసుకొని వారిని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. మండల పరిధిలో ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాకు పాల్పడితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

బాపట్ల అభివృద్ధికి ప్రణాళికలు: మంత్రి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

బాపట్లనియోజకవర్గ అభివృద్ధికి ప్రణాళికలు తయారు చేయాలని రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి, జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి కొట్టు సత్యనారాయణ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని స్పందన హాల్‌లో బాపట్ల నియోజకవర్గ అభివృద్ధి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి మాట్లాడుతూ జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలకు అవసరమైన పరిపాలన, ఆర్థిక పరమైన అనుమతుల కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్అండ్‌బి, పంచాయతీ రాజ్ రోడ్డు మరమ్మతులు, కొత్త రోడ్ల నిర్మాణా లకు అనుమతులు మంజూరు చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలో నాలుగు, ఐదు నెలల్లో రోడ్డు పనులు పూర్తవుతా యన్నారు. జాతీయ ఉపాధి హామీ పథకం కింద మండలా నికి రూ.60 లక్షల నిధులు కేటాయించినట్లు తెలిపారు. ఈ నిధులతో గ్రామీణ ప్రాంతాల్లో సిమెంట్ రోడ్లు, సైడ్ కాలువ నిర్మాణ పనులు చేపట్టాలని ఆయన చెప్పారు. జిల్లాలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం కింద సచివాలయానికి రూ.20 లక్షల నిధులు విడుదల చేసినట్లు మంత్రి చెప్పారు. ఈ నిధులతో గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. బాపట్ల మున్సిపాలిటీలో ముఖ్యమంత్రి హామీ మేరకు రూ.18 కోట్లతో రెండో సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు నిర్మించడానికి భూసేకరణ చేపట్టాలన్నారు. మున్సిపాలిటీలో రూ.10 కోట్లతో అంతర్గత రోడ్లు నిర్మించడానికి ప్రణాళికలు తయారు చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. జిల్లాలో సొసైటీల కింద ఉన్న భూములను రద్దు చేసి సాగుచేసుకుంటున్న 611 మందికి 522 ఎకరాలు భూములు వ్యక్తిగత పట్టాలు మంజూరు చేయడానికి చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ఈ సమావేశంలో బాపట్ల శాసనసభ్యులు కోన రఘుపతి, జాయింట్ కలెక్టర్ సిహెచ్ శ్రీధర్, జిల్లా రెవెన్యూ అధికారి లక్ష్మి శివ జ్యోతి, సిపిఓ భరత్ కుమార్, డిఆర్‌డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ అర్జున్, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ శంకర్‌నాయక్, గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ ప్రసాద్, వ్యవసాయ శాఖ జెడి అబ్దుల్ సత్తార్, పశుసంవర్ధక శాఖ జెడి హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

మృతిచెందిన వృద్ధురాలు

రోడ్డు ప్రమాదంలో వృద్ధురాలు మృతి

ప్రజాశక్తి-సంతమాగులూరు

మండలంలోని ఏల్చూరు గ్రామంలోని అద్దంకి-నార్కెట్‌పల్లి రహదారిపై మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో వృద్ధురాలు మృతి చెందింది. అందిన వివరాల ప్రకారం.. ఏల్చూరు ముస్లిం కాలనీకి చెందిన షేక్ మవుదమ్మ(65) తన కోడలికి మల్లెపూలు ఇచ్చేందుకు రోడ్డు దాటుతుండగా, అద్దంకి వైపు నుంచి ఏల్చూరు గ్రామంలోని జగనన్న లేఅవుట్లు పరిశీలించడానికి వస్తున్న హౌసింగ్ డిఇ దాశరథి శర్మ కారు ఢీకొంది. దీంతో మవుదమ్మ అక్కడకక్కడే మృతి చెందింది. మవుదమ్మకు ముగ్గురు పిల్లలు ఉన్నారు. భర్త గతంలోనే మృతి చెందాడు. వ్యవసాయ కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తోంది. మవుదమ్మ మృతితో ముస్లిం కాలనీలో విషాద ఛాయలు అలుముకున్నాయి. సంఘటన స్థలాన్ని ఏఎస్ఐ శ్రీనివాసరావు పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

పవన్‌కళ్యాణ్‌పై అనుచిత వ్యాఖ్యలు సరికాదు

జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెదపూడి విజయకుమార్

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

జనసేన అధినేత పవన్‌కళ్యాణ్‌పై స్థానిక శాసనసభ్యులు టిజెఆర్ సుధాకర్ బాబు అనుచిత వ్యాఖ్యలు చేయడం సరైన పద్ధతి కాదని జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెదపూడి విజయకుమార్ పేర్కొన్నారు. పవన్‌కళ్యాణ్‌పై ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్ బాబు వ్యాఖ్యలను నిరసిస్తూ జనసేన నాయకులు మంగళవారం నాగులుప్పలపాడు జనసేన పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఒంగోలు జనసేన పార్టీ కార్పొరేటర్, నగర అధ్యక్షులు మలగా రమేష్ మాట్లాడుతూ ఎర్ర బస్సులో వచ్చి ఈ రోజు కోట్లు సంపాదించావని, నీ అవినీతి బాగోతం బట్టబయలుచేస్తామని, నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని ఎమ్మెల్యే టిజెఆర్ సుధాకర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే నియోజకవర్గంలో అడ్డుకుంటామన్నారు. పవన్ కళ్యాణ్‌ను విమర్శించే స్థాయి ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబుకి లేదన్నారు. కార్యక్రమంలో జనసేన జిల్లా నాయకులు పెంట్యాల కోటేశ్వరావు, చదలవాడ ఎంపిటిసి శివకష్ణ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మలగా రమేష్

ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ఊరుకోం:..

మద్దిపాడు: ఎమ్మెల్యే టిజెఆర్ ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ఊరుకోబోమని జనసేన మండల అధ్యక్షులు నున్న బాలసుబ్రమణ్యం అన్నారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు ఆరం వెంకటేశ్వర్లు, పొన్నం అయ్యప్ప, దమ్ము సురేష్, వీర మహిళ అంగలకుర్తి సుకన్య పాల్గొన్నారు.

మెరుగైన రక్షణకు వాచ్ టవర్లు: ఎస్‌పి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

సూర్యలంక సముద్ర తీరానికి వచ్చే యాత్రికులకు మెరుగైన రక్షణ కల్పించడం కోసం వాచ్ టవర్లను నిర్మించామని ఎస్‌పి వకుల్ జిందాల్ తెలిపారు. మంగళ వారం ఆయన సూర్యలంక సముద్రతీరంలో నిర్మాణం పూర్తి కావస్తున్న 3 వాచ్ టవర్లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ నూతన బాపట్ల జిల్లా ఏర్పడిన తర్వాత సూర్యలంక సముద్ర తీరానికి యాత్రికులు ఎక్కువ సంఖ్యలో వస్తున్నందున వారి రక్షణ కోసం పటిష్ట చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అందులో భాగంగా తీరం వెంబడి పోలీస్ సిబ్బంది గస్తీని పెంచామన్నారు. ఫస్ట్ ఎయిడ్ సెంటర్, పబ్లిక్ అడ్రస్సింగ్ సిస్టమ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సముద్ర తీరంలో గజ ఈతగాళ్లను నియమించామన్నారు. వారు ఇటీవల కాలంలో అనేక మంది యాత్రికుల ప్రాణాలను కాపాడారన్నారు. సముద్ర తీరంపై మరింత నిఘా ఉంచి యాత్రికుల రక్షణకు మెరుగైన చర్యలు తీసుకోవడం కోసం సూర్యలంక సముద్రతీరం వెంబడి 3 వాచ్ టవర్ల నిర్మాణానికి ఇటీవల శంకుస్థాపన చేశామన్నారు. ప్రస్తుతం టవర్ల నిర్మాణం పూర్తి కావస్తోందన్నారు. ప్రస్తుతం పనులు వేగంగా జరుగుతున్నాయని, త్వరలోనే వాటిని ప్రారంభిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల డిఎస్పీ టి వెంకటేశులు, బాపట్ల మెరైన్ సిఐ జి సుబ్బారావు, ఎస్‌బి సిఐ ఏ శ్రీనివాస్, వెల్ఫేర్ ఆర్ఐ బి శ్రీకాంత్ నాయక్ ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

వాచ్ టవర్ నుంచి పరిశీలిస్తున్న ఎస్‌పి వకుల్ జిందాల్

బైక్‌ను ఢీకొన్న లారీ.. వ్యక్తికి తీవ్రగాయాలు

ప్రజాశక్తి-ముండ్లమూరు

ముండ్లమూరు-వేంపాడు మధ్యలో చిలకలేరు వాగు వద్ద మోటారు సైకిల్‌ను లారీ ఢీకొట్టడంతో వ్యక్తికి తీవ్రగాయాలైన సంఘటన మంగళవారం జరిగింది. తమ్మలూరుకు చెందిన గంగయ్య ముండ్లమూరు నుంచి తన స్వగ్రామం వెళ్తున్న క్రమంలో చిలకలేరు వాగు వద్ద లారీ ఢీకొట్టింది. ఈ ఘటనలో ఆయన తలకు తీవ్ర గాయాలయ్యాయి. 108 వాహనంలో అద్దంకి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మెరుగైన వైద్యం కోసం ఒంగోలు తరలించారు. ముండ్లమూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

లోకేష్‌ను కలిసిన పొగాకు రైతులు

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

కొండపి అసెంబ్లీ నియోజకవర్గం చెరువుకొమ్ము పాలెంలో పొగాకు రైతులు, కూలీలు యువనేత లోకేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. మెట్ట ప్రాంతమైన పొగాకు, కంది, మినుము వంటి మెట్ట పంటలపైనే ఆధారపడుతున్నామని, గత 20ఏళ్లుగా పొగాకు బ్యార్లకు కొత్తగా లైసెన్సులు మంజూరు చేయడం లేదన్నారు. పొగాకు పండించే రైతులకు కొత్త బ్యార్న్ మంజూరుకు చర్యలు తీసుకోవాలన్నారు. తమ ప్రాంతంలో పరిశ్రమలు ఏర్పాటు చేసి ఆదుకోవాలని కోరారు. నారా లోకేష్ స్పందిస్తూ గత నాలుగేళ్ల వైసిపి పాలనలో దేశం మొత్తంలో ఏపి రైతులను అప్పుల్లో మొదటిస్థానంలో నిలిపారన్నారు. పొగాకు రైతులకు బ్యార్న్ మంజూరుపై టుబాకో బోర్డు అధికారులతో చర్చించి, రైతులకు ఆమోదయోగ్యమైన నిర్ణయం తీసుకుంటామన్నారు. పేదలకు ఆవాసయోగ్యమైన స్థలాలు కేటాయించి, పక్కాఇళ్లు నిర్మించి ఇస్తామని కొండపి ప్రాంతంలో పరిశ్రమలు ఏర్పాటుచేసి, వలసలను నివారిస్తామని హామీ ఇచ్చారు.

ప్రజానీకానికి లోకేష్ ఆత్మీయ అభివాదం

లోకేష్‌ను కలిసిన పొన్నలూరు మండల ప్రజలు

కొండపి నియోజకవర్గం పొన్నలూరు మండలం బాలిరెడ్డిపాలెం, కోటపాడు, కల్లూరివారిపాలెం, జెడ్ మేకపాడు, ఒరుగంటివారిపాలెం గ్రామస్తులు యువనేత లోకేష్‌ను కలిసి వినతిపత్ర సమర్పించారు. వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో సంగమేశ్వరం ప్రాజెక్టు మా ప్రాంతానికి మంజూరు చేశారన్నారు. 15ఏళ్లు గడుస్తున్నా ప్రాజెక్టు, బ్రిడ్జి రెండూ నిర్మించలేదు. ఒవి రోడ్డు వెళ్లడానికి ప్రత్యామ్నాయ దారి ఏర్పాటు చేయాలన్నారు. నారా లోకేష్ స్పందిస్తూ రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సాగునీటి ప్రాజెక్టులను పూర్తిగా నిర్లక్ష్యం చేశారన్నారు. గత టిడిపి ప్రభుత్వ హయాంలో సాగునీటి ప్రాజెక్టులపై 68,294 కోట్లు ఖర్చు చేస్తే ఈ ప్రభుత్వం వచ్చాక నాలుగోవంతు కూడా ఖర్చు చేయలేదన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే సంగమేశ్వర ప్రాజెక్టు, బ్రిడ్జి నిర్మాణాన్ని పూర్తిచేస్తామని, ఒవి రోడ్డుకు వెళ్లడానికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి రాకపోకలకు ఇబ్బంది లేకుండా చేస్తామని లోకేష్ ప్రజలకు హామీ ఇచ్చారు.

నారా లోకేష్‌ను కలిసిన పెదఅలవలపాడు గ్రామస్తులు

పిసిపల్లి: కనిగిరి నియోజకర్గం పెదఅలవలపాడు గ్రామస్తులు యువనేత లోకేష్‌ను మంగళవారం కలిసి వినతిపత్రం అందజేశారు. కనిగిరి నియోజకవర్గంలో ప్రజలు తాగునీటి కోసం వర్షాధారంగా ఉన్న ఉపరితల నీటిపై ఆధారపడుతున్నారు. దీనివల్ల ఎక్కువ మంది ఆర్థరైటిస్, ఇతర వ్యాధులకు గురవుతున్నారు. గత ప్రభుత్వ హయాంలో నియోజకవర్గంలోని పిసి పల్లి, ఇతర మండలాలకు సాగర్ జలాలను అందించారన్నారు. వైసిపి ప్రభుత్వం కొన్ని గ్రామాలకు మాత్రమే సాగర్ నీటిని అప్పుడప్పుడు అందిస్తోందన్నారు. కిడ్నీ వ్యాధి గ్రామస్తులు అధికంగా ఉన్న పిసిపల్లి మండలంలో కలుషిత నీరు తాగి కిడ్నీ ఇతర సమస్యలతో మరణాలు ఎక్కువ అవుతున్నాయని ఆయన దృష్టికి తెచ్చారు. కనిగిరి నియోజకవర్గంలోని పిసిపల్లి మండలానికి సాగర్ జలాలు సరఫరాచేసి, తాగునీరు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా నారా లోకేష్ స్పందిస్తూ.. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు గుక్కెడు నీళ్లందించలేని చేతగాని ముఖ్యమంత్రి ఉండటం రాష్ట్ర ప్రజల దౌర్భాగ్యమన్నారు. జగన్మోహన్‌రెడ్డికి అడ్డగోలు దోపిడీపై ఉన్న శ్రద్ధ ప్రజల దాహం తీర్చడంపై లేదన్నారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వాటర్ గ్రిడ్ ఏర్పాటు చేసి ఇంటింటికీ స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు చర్యలు చేపట్టామన్నారు. పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయడం ద్వారా మెట్టప్రాంతంలో సాగు, తాగునీటి కష్టాలు తీరుస్తామన్నారు. వెలుగొండ ప్రాజెక్టు పరిధిలో పిసిపల్లి మండలాన్ని చేర్చి సాగర్ నీటిని అందిస్తామన్నారు.

చెక్కుల రూపంలో రాయితీ సొమ్ము, రుణాలను అందజేస్తున్న కలెక్టరు పి రంజిత్ బాషా, ప్రజాప్రతినిధులు

జగనన్న తోడు చిరువ్యాపారులకు ఆసరా

కలెక్టర్ రంజిత్ బాషా

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

చిరువ్యాపారులు, చేతివృత్తుల వారిని ఆదుకోవడానికి జగనన్న తోడు పథకాన్ని ప్రవేశ పెట్టినట్లు జిల్లా కలెక్టరు పి రంజిత్ బాషా తెలిపారు. జగనన్న తోడు పథకం నగదు పంపిణీ కార్యక్రమాన్ని తాడేపల్లిలోని సిఎం క్యాంపు కార్యాలయం నుంచి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి బటన్ నొక్కి మంగళవారం వర్చువల్ విధానంలో ప్రారంభించారు. లబ్ధిదారులతో రాష్ట్ర ముఖ్యమంత్రి మాట్లాడారు. అనంతరం జిల్లా కలెక్టరు రంజిత్‌బాషా, శాసనమండలి చీఫ్ విప్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, శాసనమండలి సభ్యురాలు పోతుల సునీత చేతుల మీదుగా జిల్లాలోని లబ్ధిదారులకు చెక్కుల రూపంలో రాయితీ సొమ్ము, రుణాలను అందజేశారు. చిరు వ్యాపారులకు రాష్ట్ర ప్రభుత్వం కొండంత అండగా నిలుస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ మేలు చేయాలనే దృక్పథంతో ప్రభుత్వం రుణసదుపాయం కల్పిస్తున్నామన్నారు. తీసుకున్న రుణాలను సకాలంలో తిరిగి చెల్లించిన వారికి వడ్డీ రాయితీని ప్రభుత్వం జమ చేస్తుందన్నారు. సంప్రదాయ నేత వృత్తిదారులు, ఇతర వృత్తుల్లోని నిరుపేదలందరికీ రుణ సదుపాయం కల్పిస్తున్నామని చెప్పారు. రుణం పొందిన వారిలో 80 శాతం మంది మహిళలే ఉన్నారన్నారు. నిరుపేదల సమస్యలన్నింటినీ పరిష్కరించి వారి అభివృద్ధికి తోడ్పాటు నందిస్తామన్నారు. చిరు వ్యాపారులలో ఆర్థికాభివృద్ధిని కల్పించడానికి ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందని జిల్లా కలెక్టరు రంజిత్ బాషా తెలిపారు. జగనన్న తోడు పథకం కింద ఇప్పటివరకు పంపిణీ చేసిన రుణాలకు వడ్డీ రాయితీని ప్రభుత్వం తిరిగి చెల్లించిందన్నారు. జిల్లాలో 24,684 మందికి రూ.49.23 లక్షలను వారి ఖాతాల్లోకి ప్రభుత్వం జమచేసిందన్నారు. అలాగే 7వ విడతలో 15,660 మందికి రూ.16.86 కోట్ల రుణాలను పంపిణీ చేయడం సంతోషదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఏ పిడి బి అర్జున్‌రావు, ఎల్‌డిఎమ్ శివకృష్ణ, డిఆర్‌డిఏ, మెప్మా అధికారులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ఉమెన్ చాందీ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఉమెన్ చాంది మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

ప్రజాశక్తి-బాపట్ల

కేరళ రాష్ట్ర ముఖ్యమంత్రిగా, ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్‌ఛార్జిగా 12 పర్యాయాలు కేరళలో శాసనసభ్యులుగా గెలుపొందిన ఉమెన్ చాంది మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని బాపట్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనారిటీ అధ్యక్షుడు పఠాన్ రాజేష్ అన్నారు. కేరళ కాంగ్రెస్ నాయకులు ఉమెన్ చాంది మృతి పట్ల బాపట్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ తీవ్ర విచారణ వ్యక్తం చేసింది. ఆదివారం బాపట్ల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో చాందిని చిత్రపటానికి పూలమాల వేసి నివాళి లర్పించారు. పఠాన్ మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు ఉమెన్ చాంది ప్రధాన భూమిక నిర్వహించారన్నారు. వివాద రహితుడిగా ఎన్నో పదవులు అలంకరించిన చాంది ఆయా పదవులకే వన్నెతెచ్చారని అన్నారు. కార్యక్రమంలో పట్టణ మహిళా అధ్యక్షులు దండు రేణుక, రాష్ట్ర ఎస్సీ సెల్ నాయకులు కట్టా లాజర్, ధోనేపూడి రవి, తాజుద్దీన్ పాల్గొన్నారు.

పోలీస్ శాఖకు హోంగార్డు సేవలు ఉపయోగకరం: ఎస్‌పి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

జిల్లాలోని హోంగార్డుల సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా 'హోంగార్డ్స్ దర్బార్' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు బాపట్ల జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. పోలీస్ శాఖకు హోంగార్డుల సేవలు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయన్నారు. మంగళవారం జిల్లా ఎస్పీ క్యాంప్ కార్యాలయ సమావేశ హాలులో 'హోంగార్డ్స్ దర్బార్' కార్యక్రమాన్ని నిర్వహించి, హోంగార్డుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని వృత్తిపరంగా వారికి వున్న సమస్యలను పరిష్కరించడానికి, వారి కుటుంబానికి భరోసా కల్పించే విధంగా తీసుకోవలసిన చర్యల గురించి సమీక్షించారు. జిల్లా ఎస్పి మాట్లాడుతూ జిల్లాలో శాంతి భద్రతల కోసం హోంగార్డ్స్ పోలీసులతో సమానంగా ట్రాఫిక్ రెగ్యులేషన్, శాంతి భద్రతల పరిరక్షణలో, నేరాలను అరికట్టడంలో పోలీసులకు వెన్నుదన్నుగా ఉంటున్నారన్నారు. హోంగార్డ్స్ రాష్ట్రంలో ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు, పండుగలు, వివిధ పర్యటనలకు వచ్చే సందర్భాలలో పోలీస్ శాఖకు వారి సేవలు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని, ఇదే విధంగా హోంగార్డ్స్ తమ సేవల్ని చిత్తశుద్ధితో నిర్వహించి బాపట్ల జిల్లా పోలీసు శాఖకు మంచిపేరు తేస్తారని ఆశిస్తున్నామని జిల్లా ఎస్పీ తెలిపారు. విధులపరంగా నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిపై శాఖాపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. 'దర్బార్' కార్యక్రమానికి హాజరైన హోంగార్డ్‌లు వారి సమస్యలను జిల్లా ఎస్పీకి తెలిపారు. కార్యక్రమంలో హోంగార్డులు వ్యక్తపరచిన సమస్యలలో కొన్నిటిని తక్షణమే పరిష్కరిస్తామన్నారు. మిగిలిన సమస్యలను కూడా ఇతర శాఖల అధికారులతో చర్చించి త్వరలోనే పరిష్కారం చూపుతామని జిల్లా ఎస్పీ తెలిపారు. హోంగార్డులకు వున్న వృత్తిపరమైన సమస్యలను పరిష్కరించడానికి, వారి కుటుంబాలకు భరోసా కల్పించడానికి ఎల్లప్పుడూ కృషి చేస్తామని ఎస్‌పి తెలిపారు. ఈ కార్యక్రమంలో బాపట్ల ఏఆర్ డిఎస్‌పి ఎండిహెచ్ ప్రేమ్‌కుమార్, నెల్లూరు జిల్లా హోంగార్డు ఏఆర్ డిఎస్‌పి చంద్రమోహన్, విజయవాడ హోంగార్డ్ ఏఆర్ డిఎస్పి ఐ మోహన్‌బాబు, వెల్ఫేర్ ఆర్ఐ బి శ్రీకాంత్ నాయక్, అడ్మిన్ ఆర్ఐ ఎల్ మన్మధరావు, ఎస్‌బి ఇన్‌స్పెక్టర్ ఏ శ్రీనివాస్, ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

'హోంగార్డ్స్ దర్బార్' నిర్వహిస్తున్న ఎస్‌పి వకుల్ జిందాల్

టిడిపితోనే మన భవిష్యత్‌కు గ్యారెంటీ

తెలుగుదేశం పార్టీ బాపట్ల నియోజకవర్గ ఇన్‌ఛార్జి వేగేశన నరేంద్రవర్మ

ప్రజాశక్తి-కర్లపాలెం

బాపట్ల నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి తెలుగుదేశం పార్టీని చేరవ చేయడమే లక్ష్యమని, తెలుగుదేశం పార్టీతోనే ప్రజలందరి భవిష్యత్‌కు గ్యారంటీ అని టిడిపి బాపట్ల నియోజకవర్గ ఇన్‌ఛార్జి వేగేశన నరేంద్రవర్మ అన్నారు. మంగళవారం కర్లపాలెం మండలం దమ్మనవారిపాలెం గ్రామంలో ఇంటింటికీ తెలుగుదేశం మీ మాట-నా బాట కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్లి తెలుగుదేశం పార్టీ విధానాలను వివరిస్తూ మహిళలకు ప్రాధాన్యతను ఇస్తూ వారికి చీర, నిత్యావసర వస్తువులు తెచ్చుకునే సంచి, తన గురుంచి తెలియజేసే కరపత్రాన్ని, తెలుగుదేశం పార్టీ ఇటీవల ప్రకటించిన మినీ మెనిఫెస్టో, భవిష్యత్తుకు గ్యారెంటీ కరపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మిమ్మల్ని నా తోబుట్టువుగా భావించి ఇలా పసుపు కుంకుమ ఇచ్చి మీ ఆశీస్సుల కోసం వచ్చానని, తనను ఆశీర్వదించి ఆదరించాలని కోరారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే భవిష్యత్‌కు గ్యారెంటీ పేరుతో అమలు చేయబోయే సంక్షేమ పథకాలతో రాష్ట్ర ప్రజల భవితకు భరోసా ఏర్పడుతుందన్నారు. మహిళలకు మహిళా శక్తి, ఆడబిడ్డ నిధి, దీపం పథకాలు, నిరుద్యోగ యువతకు యువగళం నిధి, అన్నదాతలకు సాయం, పారిశ్రామిక అభివృద్ధితో ఉద్యోగ కల్పన, బీసీలకు రక్షణ చట్టం, పేదవారిని ధనవంతులుగా చేసేలా పూర్ టూ రిచ్ ప్రణాళికలు ఇలా ప్రతి ఒక్కరికీ అండగా సంక్షేమ పథకాలు అమలు చేస్తామని అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు రైతులకు పండించిన పంటకు గిట్టుబాటు ధర, ధాన్యం కొనుగోలు డబ్బులు సమయానికి వచ్చేవని అన్నారు. సీజన్ రాగానే పంట కాలువలు పూడికతీత తీయించి సక్రమంగా నీరు అందజేసేవారు. కానీ నేడు ఈ వైసీపీ ప్రభుత్వంలో అవేమీ లేక రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే దమ్మన్నవారి పాలెం గ్రామాన్ని అన్నివిధాలా అభివృద్ధి చేసే బాధ్యత తనదని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కర్లపాలెం మండల నాయకులు, దమ్మన్నవారిపాలెం గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

మహిళను ఆప్యాయంగా పలకరించి కరపత్రాలు అందజేస్తున్న టిడిపి బాపట్ల బాధ్యులు వేగేశన నరేంద్రవర్మ

గుండ్లకమ్మకు గేట్లకు మరమ్మతులు చేపట్టాలి

ఎమ్మెల్యే టిజెఆర్‌కు విన్నవించిన రైతుసంఘం ప్రతినిధులు

ఎమ్మెల్యే టిజెఆర్‌కు అర్జీ ఇస్తున్న రైతుసంఘం ప్రతినిధులు

ప్రజాశక్తి-మద్దిపాడు

గుండ్లకమ్మ ప్రాజెక్టు గేట్లకు మరమ్మతులు చేపట్టాలని, కుడి, ఎడమ కాలువల్లో జమ్ము, చిల్ల చెట్లను తొలగించి చివరి భూములకు నీరు అందించి రైతులను ఆదుకోవాలని ఎపి రైతుసంఘం ప్రతినిధి వర్గం కోరారు. ఎమ్మెల్యే టిజెఆర్.సుధాకర్‌బాబును ఒంగోలులో ఆయన కార్యాలయంలో మంగళవారం కలిసి ఈ మేరకు విన్నవించారు. ఈ సందర్భంగా ఎపి రైతు సంఘం ప్రకాశం జిల్లా కార్యదర్శి పమిడి వెంకటరావు మాట్లాడుతూ గేట్లు కొట్టుకుపోయి 10 నెలలు దాటినా ప్రభుత్వం పట్టించుకోకపోవడం న్యాయంగా లేదన్నారు. ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ ప్రారంభం కానున్నట్లు తెలిపారు. నీరు నిల్వ చేయకపోతే 43 గ్రామాలు, ఒంగోలు పట్టణానికి తాగు నీటి సమస్య ఏర్పడుతుందన్నారు. ప్రాజెక్టు కుడి, ఎడమ కాలువల్లో జమ్ము, చిల్లచెట్లు పెరిగిపోయి నీరు ముందుకు రావడం లేదన్నారు. పూర్తి స్థాయిలో 200 క్యూసెక్కుల నీరు వదిలితే కాలువలు తెగిపోతున్నాయని తెలిపారు. స్పందించిన ఎమ్మెల్యే, వైసిపి సీనియర్ నాయకులతో కలిసి ప్రాజెక్టు ఎస్ఇ తదితర అధికారులతో మాట్లాడారు. మరమ్మతు పనులు వెంటనే చేయాలని సూచించారు. రెండు రోజుల్లో కాలువల్లో జంగిల్ క్లియరెన్స్ పనులు మొదలు పెడతామని హామీ ఇచ్చారు. కాంట్రాక్టర్ వల్ల మూడో నెంబరు గేటు పనులు నిలిచిపోయాయని, ప్రభుత్వంతో మాట్లాడి వెంటనే పనులు కొనసాగే విధంగా చర్యలు తీసుకుంటామని రైతుసంఘం ప్రతినిధి వర్గానికి హామీ ఇచ్చారు. అనంతరం గుండ్లకమ్మ ప్రాజెక్టు ఇఇ, డిఎస్ఇలకు రైతు నాయకులు అర్జీలు అందజేశారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు జె.జయంతిబాబు, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఎస్‌కె.మాబు, జిల్లా కౌలు రైతు సంఘం నాయకుడు టి.శ్రీకాంత్, రైతు నాయకులు నరసింహారావు ఉన్నారు.

రెచ్చగొడితే ప్రతిచర్య తప్పదు

- నగరంలో 'నెక్స్ సిఎం జూ.ఎన్టీఆర్' అంటూ ఫ్లెక్సీలు
- బాలినేని ప్రణీత్‌రెడ్డి అనుచరుడు సాంబశివరావు హస్తం
- మీడియాతో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్

మాట్లాడుతున్న దామచర్ల జనార్ధన్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఉమ్మడి ప్రకాశం జిల్లాలో యువగళం లోకేష్ పాదయాత్రకు వచ్చే ప్రజాదరణ చూసి ఓర్వలేక వైసిపి వివాదస్పద ఫ్లెక్సీలు పెడుతోందని, ప్రశాంతంగా ఉన్న ప్రకాశం జిల్లాలో రాజకీయ అలజడలు సృష్టిస్తోందని మాజీ శాసన సభ్యులు, తెలుగు దేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్‌రావు ఆరోపించారు. రెచ్చగొడితే తాము ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు. మళ్లీ ఇలాంటి ఘటన పునరావృతం అయితే ప్రతి చర్య తప్పదని హెచ్చరించారు. స్థానిక ఒంగోలు అసెంబ్లీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో వైసిపీ తీరుపై దామచర్ల ధ్వజమెత్తారు. బాలినేని ప్రణీత్‌రెడ్డి అనుచరుడు, డివిజన్ అధ్యక్షులు సాంబశివరావు కావాలనే ఫ్లెక్సీల వివాదానికి తెరలేపారన్నారు. ప్రకాశం జిల్లాలో విజయవంతంగా కొనసాగుతున్న యువగళం నారా లోకేష్ పాదయాత్రకు ప్రజల నుండి వస్తున్న విశేష ఆదరణ చూపి ఓర్వలేక వైసిపి నీచ రాజకీయాలకు తెరతీసిందన్నారు. వైసిపి డివిజన్ అధ్యక్షులు సాంబశివరావు పర్యవేక్షణలో నెక్స్ సిఎం జూనియర్ ఎన్టీఆర్ అంటూ ఫ్లెక్సీలు కట్టించారన్నారు. ఒంగోలు నగరంలో మొత్తం నాలుగు చోట్ల ఫ్లెక్సీలు కట్టించారని, మొదటి నుండి సాంబశివరావుది నీచ చరిత్ర అని, గతంలో జనసేన వీరమహిళ అరుణ పట్ల కూడా దురుసుగా ప్రవర్తించారన్నారు. ఎన్నడూ లేని విధంగా ప్రశాంతంగా ఉండే ప్రకాశం జిల్లాలో ఫ్యాక్షన్ వాతావరణం సృష్టించేందుకు ఫ్లెక్సీ వివాదం తీసుకొచ్చారన్నారు. ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు నీచ పనులకు దిగడం సిగ్గు చేటన్నారు. ఒకటో డివిజన్ వాలంటీర్ ఆఫ్రీద్, రఘు అనే వ్యక్తులు ఈ ఫ్లెక్సీలు కట్టారని తెలిపారు. వాలంటీర్ ఫ్లెక్సీ కట్టాల్సిన పనేంటని దామచర్ల ప్రశ్నించారు. వైసిపి ఆరాచక శక్తులను వదిలి పెట్టే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. శాంతిభద్రతలను పరిరక్షించాల్సిన బాధ్యత జిల్లా పోలీసు శాఖపై ఉందన్నారు. జిల్లా ఎస్పీ మలిక గర్గ్ స్పందించి ఫ్లెక్సీ వివాదం సృష్టించిన 1వ డివిజన్ వైసిపీ అధ్యక్షులు సాంబశివరావుపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు కామేపల్లి శ్రీనివాసరావు, నాగేశ్వరరావు, శ్రీను పాల్గొన్నారు.

జిల్లా అభివృద్ధిపై చర్చకు సిద్ధమా?

- జిల్లాకు సిఎం చేసిందేమీ లేదు..
- మోటార్లకు మీటర్లు పెడితే పగలగొట్టండి..
- తమ కార్యకర్తల్ని వేధించిన ఏ ఒక్కరినీ వదిలిపెట్టం
- టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్

టిడిపి జిల్లా నేతలతో లోకేష్

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో, పొన్నలూరు

ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రకాశం జిల్లాకు చేసిందేమీ లేదని, జిల్లా అభివద్ధిపై తాను చర్చకి సిద్ధమని, వైసిపి నాయకులు సిద్ధమా..' అని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ సవాల్ విసిరారు. వెలిగొండ ప్రాజెక్ట్ పనులు ఏడాదిలో పూర్తి చేస్తామని చెప్పి ఆరు సార్లు తేదీలు మార్చారన్నారు. యువగళం పాదయాత్రలో భాగంగా మంగళవారం పొన్నలూరు మండలం కె.అగ్రహారంలో జరిగిన బహిరంగ సభలో నారా లోకేష్ ప్రసంగించారు. కొండపి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీకి కంచుకోటని తెలియజేశారు. వరాహ లక్ష్మినరసింహ స్వామి ఆలయం, వల్లూరమ్మ ఆలయం ఉన్న పుణ్యభూమి కొండపి అని తెలిపారు. కొండపి రూపురేఖలు మార్చిన గొప్ప నేత దామచర్ల ఆంజనేయులు అని కొనియాడారు. పొగాకు రైతుల కష్టాలు చూసి కొండపి లో పొగాకు బోర్డు ఏర్పాటు చేసిన ఘనత మాజీ సిఎం, టిడిపి వ్యవస్థాపక అధ్యక్షులు ఎన్టీఆర్‌కు దక్కుతుందన్నారు. పవిత్రమైన కొండపి నేల పై పాదయాత్ర చెయ్యడం తన అదృష్టమని, యువగళం మనగళం..ప్రజాబలం అని తెలిపారు. నడికుడి – కాళహస్తి పనులు రైల్వే పనులు పూర్తి కాలేదని, నిమ్జ్ నేషనల్ ఇండస్ట్రియల్ మ్యానుఫ్యాక్చరింగ్ జోన్ ఏర్పాటు కోసం టిడిపి హయాంలో భూసేకరణ చేశామన్నారు. దొనకొండ వద్ద ఇండస్ట్రియల్ హబ్ ఏర్పాటు చెయ్యాలని టిడిపి ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేసిందని, సంగమేశ్వర ప్రాజెక్టు పనులు పూర్తి చేసి సాగునీరు అందిస్తామన్నారు. పాలేరు, మూసి నదులకు వెలిగొండ తూర్పు కాలువను అనుసంధానం చేస్తామని, చెక్ డ్యామ్స్ నిర్మాణం చేస్తామన్నారు. జామాయిల్, శనగ, పొగాకు రైతుల కష్టాలు తెలుసని, మీ పెట్టుబడి తగ్గించి గిట్టుబాటు ధర కల్పిస్తామన్నారు. ఆక్వా రైతులు పడుతున్న కష్టాలు తెలుసని, జగన్ అసమర్థ పాలనతో ఆక్వా రంగం సంక్షోభంలో పడిందన్నారు. విద్యుత్ ఛార్జీలు, ఫీడ్, మందులు, యంత్రాల ధరలు జగన్ ప్రభుత్వం పెంచిందన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే తక్కువ ధరకే విద్యుత్ అందజేస్తామని, ఫీడ్, మందులు, యంత్రాల ధరలు తగ్గించి ఆక్వా రైతుల్ని ఆదుకుంటామన్నారు. టిడిపి నాయకుల్ని, కార్యకర్తల్ని వేధించిన ఏ ఒక్కరినీ వదిలిపెట్టను. అందరికీ వడ్డీతో సహా చెల్లిస్తామన్నారు. వంద సంక్షేమ కార్యక్రమాలు రద్దు చేసిన మొదటి సిఎం జగన్ అని, మహిళల్ని నమ్మించి మోసం చేశాడన్నారు. సంపూర్ణ మద్యపాన నిషేధం తర్వాతే ఓట్లు అడుగుతా అని అంటున్నాడని, ఇప్పుడు ఏం మొఖం పెట్టుకొని ఓట్లు అడుగుతున్నాడని ప్రశ్నించారు. ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికి అమ్మఒడి ఇస్తానని మోసం చేశాడన్నారు. 2 వేల కిలోమీటర్ల పాదయాత్రలో ప్రజల కష్టాలు చూశానని, కన్నీళ్లు తుడుస్తామని, భవిష్యత్తుకు గ్యారంటీ పేరుతో అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రకటించామన్నారు. రైతుల్ని ఆదుకోకపోగా మోటార్లకు మీటర్లు పెడుతున్నాడని, అవి రైతులకు ఉరితాళ్లుగా మారుతున్నాయన్నారు. మీటర్లు బిగిస్తే పగలగొట్టాలని, టిడిపి రైతులకు అండగా ఉంటుందన్నారు. జగన్ ఉద్యోగస్తులను వేధిస్తున్నాడని, వారంలో సీపీఎస్ రద్దు చేస్తామని చెప్పి 200 వారాలు దాటినా సిపిఎస్ రద్దు చెయ్యలేదన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే దళితులను వేధించిన వారిని కఠినంగా శిక్షిస్తామన్నారు. ఉమ్మడి ప్రకాశం జిల్లా ప్రజలు జిల్లా ప్రజలు 2019లో టిడిపి గౌరవాన్ని నిలబెట్టి 4 సీట్లు గెలిపించారన్నారు. 2024 లో అధికారంలోకి వచ్చిన వెంటనే ఉమ్మడి ప్రకాశం జిల్లాను అభివద్ధి చేస్తామన్నారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు, అద్దంకి, కొండపి ఎమ్మెల్యేలు గొట్టిపాటి రవికుమార్, డిబివి స్వామి, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య, మాజీ ఎమ్మెల్యేలు ముత్తుముల అశోక రెడ్డి, బిఎన్ విజయ్‌కుమార్, గూడూరి ఎరిక్షన్ బాబు, బిసి జనార్ధన్ రెడ్డి, ఎంఎంకొండయ్య పాల్గొన్నారు.

లోకేష్‌కు పొగాకు గజమాలతో సత్కారం

మాట్లాడుతున్న లోకేష్

లోకేష్‌కి అడుగడుగునా జన నీరాజనం

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర కొండపి నియోజకవర్గంలో విజయవంతమైంది. నియోజకవర్గంలో రెండు రోజుల పాటు యువగళం పాదయాత్రను నారా లోకేష్ కొనసాగించారు. కందుకూరు నియోజకవర్గం నుంచి కొండపి నియోజకవర్గంలోని పొన్నలూరు మండలంలో అడుగుపెట్టిన లోకేష్ రెండు రాత్రులు మండలంలోనే బస చేశారు. ఆయన పాదయాత్రలో అనేక వర్గాలను కలుసుకున్నారు. పొగాకు రైతులతో భేటీ అయ్యారు. నియోజకవర్గంలో పాదయాత్రకు అడుగడుగునా ప్రజలు ఘన స్వాగతాలు పలికారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు రెట్టింపు ఉత్సాహంతో పనిచేశారు. పాదయాత్ర విజయవంతానికి కొండపి ఎమ్మెల్యే డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్యనారాయణ(సత్య) చేసిన ఏర్పాట్లు ఫలించాయి.

లోకేష్ బహిరంగ సభకు హాజరైన జనం

మండలంలోని కె.అగ్రహారంలో జరిగిన బహిరంగ సభలో లోకేష్ ప్రసంగిస్తూ పలు హామీలు ఇచ్చారు. కొండపి నియోజకవర్గంలో పాదయాత్ర విజయవంతం కావటంతో టిడిపి నాయకులు, కార్యకర్తలలో ఉత్సాహం కనిపించింది.

లోకేష్‌తో మహిళల కరచాలనం

'మద్దాళి'కి పురస్కారం

ప్రజాశక్తి-చీమకుర్తి

చీమకుర్తికి చెందిన అభయకళారాధన సంస్థ అధ్యక్షుడు మద్దాళి మాధవరావుకు హైదరాబాదుకు చెందిన సర్వేజన సుఖినోభవంతు సంస్థ జాతీయ ప్రతిభ సేవా భూషణ్ పురస్కారం అందజేశారు. హైదరాబాదులో నిర్వహించిన కార్యక్రమంలో విశ్రాంత జడ్జి జస్టిస్ చంద్రకుమార్ చేతుల మీదుగా మద్దాళి మాధవరావుకు పురస్కారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండలి కృష్ణారెడ్డి, దైవజ్ఞశర్మ, భారతి, కూచిపూడి వేపటికృష్ణాది శేషు, ఫిలించాంబర్ బోర్డు మెంబర్ సత్యనారాయణ పాల్గొన్నారు.

కారంచేడు మృతవీరుల సంస్మరణ సభ

ప్రజాశక్తి-చీమకుర్తి

కేంద్ర ప్రభుత్వం భారత రాజ్యాంగం స్థానంలో మను సంస్కృతిని అమలు చేయాలని చూస్తుందని కెవిపిఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి దుడ్డు వెంకటరావు తెలిపారు. మండల పరిధిలోని కెవిపాలెంలో ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో కారంచేడు దళిత మృతవీరుల సంస్మరణ సభ మంగళవారం నిర్వహించారు. సభకు ఎంఆర్‌పిఎస్ జిల్లా నాయకుడు బక్కా డేవిడ్‌రాజు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా దుడ్డు వెంకటరావు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చాక కార్పొరేట్లకు కొమ్ము కాస్తూ రాజ్యాంగంలో పొందు పరిచిన రిజర్వేషన్లు ఎత్తివేసేందుకు కుట్ర చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో యాదవ రచయితల సంఘం కన్వీనర్ పిన్నిక శ్రీను, కళాకారుడు భాను, ఎంఆర్‌పిఎస్ నాయకులు రవి కుమార్, కిషోర్, ఆరెతోటి రాంబాబు, పి. కొండలరావు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే బాలినేనికి శుభాకాంక్షలు

ప్రజాశక్తి-కొండపి

మాజీ మంత్రి, ఒంగోలు బాలినేని శ్రీనివాసరెడ్డి అమెరికా పర్యటనను ముగించుకొని హైదరాబాదు వచ్చారు. ఈ సందర్భంగా కొండపి జడ్‌పిటిసిచ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ చైర్మన్ అరుణ వెంకటాద్రి రెడ్డి బాలినేని శ్రీనివాసరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు.

వృద్ధులకు భోజనం పంపిణీ

ప్రజాశక్తి-టంగుటూరు

మండల పరిధిలోని కారుమంచి గ్రామ నివాసి, వైసిపి మండల నాయకుడు, సిరి కన్‌స్ట్రక్షన్స్ అధినేత సిరిపురపు విజయభాస్కర్‌రెడ్డి సేవా స్ఫూర్తే తన ఎదుగుదలకు కారణమని హైకోర్టు న్యాయవాది కరవది అనిల్ తెలిపారు. భాస్కర్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలు టంగుటూరులో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. అనంతరం జాతీయ రహదారిపై ఉన్న వద్ధులు, మానసిక వికలాంగులు, రోడ్ల పక్కన నివసిస్తున్న అనాధలకు భోజనం అందజేశారు. ఈ కార్యక్ర మంలో నత్తల క్రాంతి కుమార్, బ్రాహ్మణకాక మోహనకష్ణ, దండేల వినోద్, గంజి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

పోషకాహారం అందజేత

ప్రజాశక్తి-టంగుటూరు

అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారులు నాణ్యమైన పోషకాహారాన్ని అందించాలని ఎంపిపి పటాపంజుల కోటేశ్వరమ్మ తెలిపారు. టంగుటూరులోని 117వ నంబరు అంగన్‌వాడీ కేంద్రాన్ని ఎంపిపి మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా చిన్నారులకు అందించే కోడిగుడ్లు, కందిపప్పు, చిక్కీల నాణ్యతను ఆమె పరిశీలించారు. నాణ్యతలేని, కాలం ముగిసిన కోడిగుడ్లు, ఇతర నిత్యావసర సరుకులను కాంట్రాక్టర్లకు తిప్పి పంపాలని ఎంపిపి అంగన్‌వాడీ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీలు బషీరున్నీసా బేగం, అపర్ణ పాల్గొన్నారు.

రంగయ్యకు నివాళి

ప్రజాశక్తి- రాచర్ల

మండల పరిధిలోని ఆకవీడు గ్రామానికి చెందిన విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు నందవరం రంగయ్య మంగళవారం మతి చెందాడు. రంగయ్య మృతదేహాన్ని మాజీ ఎమ్మెల్యే పిడతల రాంభూపాల్ రెడ్డి , వైసిపి నాయకుడు పిడతల ప్రవీణ్ కుమార్ రెడ్డి, పోతిరెడ్డి శంకర్ రెడ్డి తదితరులు సందర్శించి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

లక్ష్యం ఘనం.. ఆచరణ శూన్యం

- ఆదాయ, కుల ధ్రువీకరణ పత్రాల జారీకే ప్రాధాన్యం
- నివాసితుల బయోమెట్రిక్‌తో సరి
- కుటుంబ మ్యాపింగ్ మార్పులు, బియ్యం కార్డుల జారీ వాయిదా
- ఇదీ జగనన్న సురక్ష తీరు


సర్టిఫికెట్లు అందజేస్తున్న నాయకులు (ఫైల్)

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

అర్హత ఉండి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందని వారికి పథకాలు అందించాలన్న లక్ష్యంతో జగనన్న సురక్ష పథకం అమలు చేస్తున్నారు. ఆచరణలో అందుకు భిన్నంగా సాగుతోంది. అధికారులు, వాలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు, క్షేత్రస్థాయిలో ప్రజల వద్దకు వెళ్లి వివరాలు తెలుసుకుని అర్హత కలిగిన వారు మిగిలిపోతే వారికి అవకాశం కల్పించాల్సి ఉంది. బియ్యం కార్డుదారులు ఉన్నారా లేదా తెలుసుకోవడం, ఉంటే వారి నుంచి బయోమెట్రిక్ లేదా ఐరిష్ నమోదు చేయడం, ఆదాయ, కుల ధ్రువీకరణ పత్రాలకు దరఖాస్తులు ఇస్తే తీసుకుంటున్నారు. ఇంట్లో కుటుంబ సభ్యులు ఎవరైనా మరణిస్తే అవసరమయ్యే ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్, ఆస్తుల బదలాయింపు, విక్రయాల ద్వారా పేర్లు మార్పు, బియ్యం కార్డుల జారీ, ప్రజాసాధికార సర్వేలో జరిగిన కుటుంబ సభ్యుల మ్యాపింగ్, కౌలు రైతులకు సిసిఆర్‌సి కార్డులు తదితర అంశాలపై దష్టి సారించలేదు. బియ్యం కార్డులు, పింఛన్లు పునరుద్దరించాలని జిల్లాలో దాదాపు 70 వేల కుటుంబాల వారు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. వారు ఇప్పటికీ సచివాలయాలు, మండల కార్యాలయాల చుట్టూ తిరుగుతూనే ఉన్నారు. సురక్ష కార్యక్రమం ద్వారా కుటుంబ మ్యాపింగ్ విభజనకు అవకాశం కల్పిస్తామని చెప్పినా ఆచరణలో అందుకు పలు ఆంక్షలు విధించారు. జగనన్న సురక్ష కార్యక్రమ కేవలం ఆదాయ, కుల ధ్రువీకరణ పత్రాల జారీకే పరిమతమైందన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

పాదయాత్రను జయప్రదం చేయాలి

మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

ప్రజాశక్తి-పొదిలి

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర ఈనెల 21 మార్కాపురం నియోజక వర్గంలోకి ప్రవేశించనున్నట్లు టిడిపి మార్కాపురం నియోజక వర్గ ఇన్‌ఛార్జి తెలిపారు. ఈ పాదయాత్రలో టిడిపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు. పాదయాత్ర కోసం చేస్తున్న ఏర్పాట్లను మంగళవారం ఆయన పర్యవేక్షించారు. అనంతరం స్థానిక టిడిపి కార్యాలయంలో కందుల విలేకరులతో మాట్లాడారు. లోకేష్ పాదయాత్ర ఈనెల 21న మధ్యాహ్నం కెకెమిట్ల మండలం పెదారికట్ల వద్ద మార్కాపురం నియోజకవర్గం లోకి ప్రవేశిస్తుందన్నారు. రాత్రికి పొదిలి మండలం పోతవరం గ్రామం వద్ద బస చేస్తారని తెలిపారు. 22న పొదిలి చిన్న బస్టాండ్ సెంటర్‌లో లోకేష్ బహిరంగ సభ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, మాజీ జడ్‌పిటిసి కాటూరి వెంకట నారాయణ బాబు, మాజీ సర్పంచి కాటూరి నారాయణ ప్రతాప్, రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ మాజీ సభ్యురాలు డాక్టర్ స్వర్ణ గీత, శివాలయం ట్రస్ట్ బోర్డు మాజీ చైర్మన్ సామంతపూడి నాగేశ్వరరావు, టిఎన్‌ఎస్‌ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్ కుమార్, టిడిపి మండల, పట్టణ అధ్యక్షులు మీగడ ఓబుల్ రెడ్డి, ముల్లా ఖుర్దూస్, కార్యదర్శి శ్రీను, తెలుగు యువత మండల కార్యదర్శి పోపూరి నరేష్, తెలుగు యువత నాయకులు ఏటి ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

అధిక దిగుబడులు సాధించాలి

ప్రజాశక్తి-దర్శి

గిరిజన రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులు పాటించి అధిక దిగుబడులు సాధించాలని గుంటూరు లామ్‌ఫామ్ పరిశోధన సంచాలకులు డాక్టర్ ప్రసాదరావు తెలిపారు. భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి 95వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా మూడు రోజుల పాటు గిరిజన ఉపప్రణాళిక ద్వారా గిరిజన రైతులకు సాంకేతిక విజ్ఞానంపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కెవికె ప్రధాన శాస్త్రవేత్త దుర్గాప్రసాద్, శాస్త్రవేత్తలు డాక్టర్ ఉష, ఎన్.శివ, టివి.రెడ్డి, జాహ్నవి, లీలాకృష్ణ, మానస, గిరిజన రైతులు తదితరులు పాల్గొన్నారు.

పిడిసిసి బ్యాంకు చైర్మన్‌గా ప్రసాద్‌రెడ్డి

ప్రజాశక్తి-పామూరు

జిల్లా సహకార కో ఆపరేటివ్ బ్యాంకు చైర్మన్‌గా కనిగిరికి చెందిన వైసిపి నాయకుడు, మాజీ జడ్‌పిటిసి వైఎం.ప్రసాద్ రెడ్డిని నియమితుల య్యాడు. ఈ మేరకు రాష్ట్ర ప్రభత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్బ:గా కనిగిరి ఎఎంసి మాజీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ ప్రసాదరెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా పలువురు నాయకులు ప్రసాదరెడ్డికి అభినందనలు తెలిపారు.

దర్శి వ్యవసాయ మార్కెట్ కమిటీ

చైర్మన్ పదవి ఎవరికి దక్కేనో..?

ప్రజాశక్తి-దర్శి

దర్శి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వైవి.సుబ్బయ్య పదవి ఈనెల 12తో ముగియనుంది. గతంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఒసి జనరల్‌కు కేటాయించారు. ప్రస్తుతం బీసీ మహిళకు కేటాయించినట్లు కార్యదర్శి టి. మస్తాన్‌రావు తెలిపారు. ఈ పదవికి ఎమ్మెల్యే డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్ ఎవరికి సిఫారుసు చేస్తే వారికే దక్కుతుంది. వైసిపి ప్రభుత్వం వచ్చిన తరువాత ఆ పార్టీ మండల మండల కన్వీనర్లుగా ఉన్న వెన్నపూస వెంకటరెడ్డి, తాళ్ళూరు మండల వైసిపి కన్వీనర్ ఇడనమకంటి వేణుగోపాల్‌రెడ్డి, దర్శి చెందిన వైవి.సుబ్బయ్య మార్కెట్ కమిటీ చైర్మన్లు పనిచేశారు. పస్తుతం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి బీసీ మహిళకు కేటాయించడంతో దర్శికి చెందిన ఎఎంసి మాజీ

డైరెక్టరు షేక్ అమీన్‌బాషా సతీమణి మాజీ వార్డు మెంబరు షేక్ షకీలాకు ఈ పదవి దక్కే అవకాశాలు ఉన్నట్లు విశ్వనీయ వర్గాల సమాచారం. మండల పరిధిలోని జమ్ముకులదిన్నె సర్పంచి మర్రి సత్యనారాయణ సతీమణి రాధ, కురిచేడు మండల వైసిపి కన్వీనర్ అన్నాబత్తుల సుబ్బయ్య, కురిచేడు మండలం గంగదొనకొండకు చెందిన కందే గంగయ్యయాదవ్, కురిచేడుకు చెందిన వైసిపి సాంస్కృతిక విభాగం జిల్లా అధ్యక్షుడు షేక్ సైదా తమ సతీమణుల కోసం పదవిని ఆశిస్తున్నారు.అయితే మిల్లరు బుజ్జి గత కొంతకాలంగా ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్, మద్దిశెట్టి శ్రీధర్‌తో సన్నిహితంగా ఉంటున్నారు. ఇటీవల వైఎస్‌జ రాజశేఖరరెడ్డి జయంతి, వివిధ కార్యక్రమాలకు భారీగా ప్లెక్సీలు ఏర్పాటు చేశారు. పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో బుజ్జి సతీమణి షకీలాకు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి దక్కే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తుంది.

జగనన్న సురక్షతో సమస్యల పరిష్కారం

దృవీకరణ పత్రాలు అందజేస్తున్న వైసిపి ఇన్‌ఛార్జి వెంకటేష్

ప్రజాశక్తి-చీరాల

జగనన్న సురక్ష కార్యక్రమంలో కులం, ఆదాయం తదితర ధ్రువీకరణ పత్రాలను సత్వరమే అందజేస్తున్నట్లు వైసిపి ఇన్‌చార్జి కరణం వెంకటేష్ తెలిపారు. మండలంలోని ఈపురుపాలెం సచివాలయం పరిధిలో వైసిపి మండల నాయకులు బిట్ర శ్రీనివాసరావు పర్యవేక్షణలో మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. సచివాలయం పరిధిలో దరఖాస్తు చేసుకున్న 2,276 మందికి సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. సురక్ష కార్యక్రమంలో జిల్లాలో మూడో స్థానంలో ఉందని అన్నారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన ఈపూరుపాలెంకు చెందిన గెల్లి హరిబాబు కుమార్తె పద్మ ప్రియకు రూ.5లక్షల విలువైన చెక్కును కరణం వెంకటేష్ బాబు చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, స్పెషల్ ఆఫీసర్ సత్తార్, తహశీల్దారు జె ప్రభాకరరావు, ఆర్‌బికె చైర్మన్ కావూరి రమణారెడ్డి, జెడ్పిటిసి ఆకురాతి పద్మిని, గట్టు మోహన్‌రావు, ముట్టె శేషు, దేవరపల్లి నరేష్, మాచర్ల ఆంజనేయులు, షేక్ మస్తాన్, ఇనుకోటి వెంకటేశ్వర్లు, షేక్ నూర్, బుర్ల సాంబశివరావు, నాదెండ్ల కోటేశ్వరరావు, ఏపిఎం సుబ్బారావు పాల్గొన్నారు.

నగరం : పేద ప్రజలకు మేలు చేయాలనే సంకల్పంతో జగనన్న సురక్ష కార్యక్రమం చేపట్టినట్లు ఎంపీపీ చింతల శ్రీకృష్ణయ్య అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు నెల రోజుల నుంచి జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండలంలోని ఈదుపల్లి, నగరం సచివాలయల వద్ద నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎంపిపి మాట్లాడారు. గడచిన నాలుగు సంవత్సరాల కాలంలో పేదలకు అనేక రకాల సంక్షేమ కార్యక్రమాలు అందజేసినట్లు తెలిపారు. అర్హులు ఎవరైనా ఉండి సంక్షేమ ఫలాలు అందకపోతే జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా వారికి సంక్షేమ పథకాలు అందజేయటమే కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు ఎం శ్రీనివాసరావు, ఎంపీడీవో చక్రపాణి ప్రసాద్, సర్పంచులు ఇంకొల్లు రామకృష్ణ, చింతల పవన్ కుమార్, తాడివాక అనిల్ కుమార్, చింతల సుబ్బారావు, నగరం పీఏసీఎస్ అధ్యక్షులు మత్తి రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

భట్టిప్రోలు: మండలంలోని ఓలేరు, పెదపులివర్రు గ్రామాలలో మంగళవారం జగనన్న సురక్ష శిబిరాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలను ఎంపిపి దావూరి లలితకుమారి, జెడ్పిటిసి టి ఉదయ్ భాస్కరి చేతుల మీదుగా అందజేశారు. ఎంపిపి మాట్లాడుతూ జగనన్న సురక్ష పథకం పేద మధ్యతరగతి ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉందన్నారు. సుమారు 11 రకాల సర్టిఫికెట్లు ఉచితంగా అందజేస్తున్నట్లు తెలివపారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు మెరుగు రంగారావు, నీలా ఉషారాణి, మండల ప్రత్యేక అధికారి హనుమంతరావు, ఎంపిడిఓ చంద్రశేఖర్, ఎంపిటిసిలు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

కొల్లూరు : జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా కొల్లూరు 3వ సచివాలయంలో స్పెషల్ ఆఫీసర్ రమణ ధ్రువీకరణ పత్రాలను మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి సురక్ష దోహదపడుతుందని అన్నారు. అర్హత కలిగిన లబ్ధిదారులందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు ఏ శ్రీనివాసరావు, ఈవోపీఆర్డి సిహెచ్ రవిబాబు, కొల్లూరు కార్యదర్శి గ్రేడ్-5 సాంబశివరావు, మండల వైస్ ప్రెసిడెంట్ మురాల రాంబాబు, జెడ్పిటిసి సభ్యులు సుబ్బారావు, వైసిపి నాయకులు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

పేదోడి వైద్యానికి భరోసా ఆరోగ్యశ్రీ

ప్రజాశక్తి-చీరాల

వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్

హెర్నియా సమస్యతో బాధపడుతున్న వారు నిర్లక్ష్యం చేయవద్దని జనరల్, లాప్రోస్కోపి సర్జన్ డాక్టర్ గవిని లక్ష్మీ నారాయణ అన్నారు. ఆరోగ్యశ్రీ ద్వారా సరైన వైద్యం అందుబాటులో ఉందని చెప్పారు. శ్రీకామాక్షి కేర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన ఉచిత హెర్నియా వైద్య శిబిరంలో ఆయన మాట్లాడారు. ఈ శిబిరంలో 53మందికి కన్సల్టేషన్, వ్యాధి నిర్ధారణ, రక్త పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. అవసరమైన వారికి ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా ఆపరేషన్ చేస్తున్నామన్నారు. హాస్పటల్ ఎండి డాక్టర్ తాడివలస దేవరాజు మాట్లాడుతూ అన్ని రకాల ఎముకల ఆపరేషన్లు, జనరల్ మరియు లాప్రోస్కోపి ఆపరేషన్లు, కిడ్నీలో రాళ్ల ఆపరేషన్లు, చెవి, ముక్కు, గొంతు ఆపరేషన్లు వైఎస్సార్ ఆరోగ్యశ్రీ ద్వారా తమ హాస్పిటల్‌లో ఉచితంగా చేస్తామని తెలిపారు. పేషెంట్ చేరిన 24 గంటలలోపే ఆపరేషన్‌కు అవసరమైన అన్ని రకాల అనుమతులను ట్రస్ట్ అందజేస్తుందని తెలిపారు. బాపట్ల, పర్చూరు, చీరాల ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎముకల స్పెషలిస్ట్ డాక్టర్ చైతన్య చౌదరి, హాస్పటల్ జీఎం తాడివలస సురేష్, ఆరోగ్యమిత్ర అనిల్, బోయజ్ , శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఎంపి మోపిదేవి సమక్షంలో వైసీపీలో చేరిన టీడీపీ నాయకులు

మోపిదేవి సమక్షంలో వైసిపిలో చేరిక

ప్రజాశక్తి-రేపల్లె/నగరం

ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రజరంజక పాలనకు ఆకర్షితులైన పలువురు టీడీపీ నాయకులు సానుభూతిపరులు పార్టీలోకి చేరి నట్లు రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ రావు తెలిపారు. స్థానిక పార్టీ కార్యాలయంలో మంగళవారం నగరం మండలం చిన్నమట్లపూడి గ్రామానికి చెందిన టిడిపి మాజీ సర్పంచ్ కరీముల్లా ఆధ్వర్యంలో గ్రామస్తులు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలకు ప్రజల ఆదరాభిమానాలు పొందాయని తెలిపారు. మాజీ సర్పంచ్ కరీముల్లా మాట్లాడుతూ, ఎంపీ మోపిదేవి నాయకత్వంపై ఉన్న నమ్మకంతో పార్టీలో చేరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ పట్టణ అధ్యక్షులు గడ్డం రాధాకష్ణ మూర్తి, నగరం ఎంపీపీ చింతల శ్రీకష్ణయ్య, నాయకులు ప్రసాదం వాసుదేవరావు, చినమాట్లాపూడి గ్రామ నాయకులు ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

మురుగు కాలువలో గుర్రపుడెక్క తొలగింపు

ప్రజాశక్తి-భట్టిప్రోలు

భట్టిప్రోలు నుంచి గూడవల్లి, గంగోలు వరకు కొనసాగే కనగాల అవుట్‌ఫాల్ మురుగు కాలువలో ఎట్టకేలకు గుర్రపుడెక్క తొలగింది. గత కొన్నేళ్లుగా ఈ మురుగు కాలువ గుర్రపుడెక్కతో నిండిపోయి అధిక వర్షాలకు మురుగు పారుదల కాక ఎగతట్టి వందలాది ఎకరాల పంట భూములు ముంపునకు గురై రైతులు తీవ్రంగా నష్టపోతూ వుండేవారు. దీంతో ఈ ఏడాది ఖరీఫ్ ప్రారంభానికి ముందుగా 'గుర్రపు డెక్కతో పొంచి ఉన్న ప్రమాదం' అనే శీర్షికతో ప్రజాశక్తిలో వార్త రావటంతో స్పందించిన మంత్రి నాగార్జున అవుట్‌ఫాల్‌లు పరిశీలిం చారు. తక్షణమే గుర్రపుడెక్కను తొలగించి రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని అధికారులను అదేశించారు. దీంతో అధికారులు గుర్రపుడెక్కకు మందు పిచికారీ చేసి దానిని కూలీలతో తొలగించారు. ఇదిలావుండగా ఈ గుర్రపుడెక్కను పూర్తిగా తొలగించలేదని ఐలవరం, కనగాల రైతులు ఆరోపించారు. ఆయా గ్రామాల సమీపంలో మరికొంత డెక్క అలాగే ఉందని చెబుతున్నారు. దీని వలన కూడా వర్షపునీరు పూర్తిగా పారుదల కాకుండా అడ్డం పడే పరిస్థితి ఉందని అంటున్నారు. దీనిని కూడా మందు చల్లి తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

36 యూనిట్లు గ్రౌండ్ చేసేందుకు ఏర్పాట్లు : ఏపీఎం

ప్రజాశక్తి - పంగులూరు.

మండలంలో పిఎంఈజీపి, పీఎం ఎఫ్ఎంఈ, డైరీ పథకం ద్వారా మొత్తం 36మంది లబ్ధిదారులకు బ్యాంకు రుణాలను ఆగస్టు మొదటి వారంకు గ్రౌండింగ్ చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నామని వైయస్సార్ కాంతి పథకం ఏపీఎం జ్యోతి ప్రసాదు తెలిపారు. మంగళవారం ఆయన "ప్రజాశక్తి"తో మాట్లాడుతూ ఐకెపి ప్రాజెక్టు డైరెక్టర్ సూచన మేరకు గత నెలలో రుణ మేళ ఏర్పాటు చేశామన్నారు. 14 సచివాలయాల పరిధిలో పీఎంఈజీపికి 40, పిఎం ఎఫ్ఎంఈకి 15, డైరీ యూనిట్ పథకం కింద పది అప్లికేషన్లు వచ్చాయని తెలిపారు. ఈ అప్లికేషన్లను బ్యాంక్ మేనేజర్ల ద్వారా వెరిఫికేషన్ చేయించామని చెప్పారు. వీటిలో పీఎంఈజీపి 15 అప్లికేషన్లు, పీఎం ఎఫ్ఎంఈ అప్లికేషన్లు 11, డైరీ యూనిట్ 10 అప్లికేషన్లు, మొత్తం 36 అప్లికేషన్లను బ్యాంకర్లు ఆమోదించార ని తెలిపారు. వీటిపై జిల్లా అధికారుల ద్వారా డి పి ఆర్ రిపోర్టును తయారు చేయించి, పిడి కవరింగ్ లెటర్‌తో సంబంధిత బ్యాంకర్లకు పంపిస్తామని తెలిపారు. పీఎంఈజీపి, పీఎం ఎఫ్ఎంఈలకు 35శాతం సబ్సిడీ వస్తుందని అన్నారు. యూనిట్‌లను మూడేళ్లపాటు సక్రమంగా నడిపి, నెలవారీ కిస్తీలు సక్రమంగా చెల్లిస్తే, మూడేళ్ల తర్వాత సబ్సిడీ జమవుతుందని తెలిపారు. ఈ పథకాలలో ఎస్సీ, బీసీ, ఎస్టీ, మైనార్టీ, ఓసి, మహిళలైతే 35 శాతం సబ్సిడీ, ఓసి, పురుషులైతే 25శాతం సబ్సిడీ వస్తుందని తెలిపారు. ఇంకా ఎవరైనా కొత్తవారు బ్యాంకర్ల ద్వారా విల్లింగ్ తెచ్చుకుంటే వారికి కూడా రుణం మంజూరు చేయించి యూనిట్ గ్రౌండ్లింగ్ చేయిస్తామని తెలిపారు. పేదలకోసం ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని ఆయన కోరారు.

హాస్పిటల్ నుండి బయటికి వస్తున్న మాజీ ఎంఎల్ఏ ఆమంచి

హాస్పిటల్ నుండి ఆమంచి డిశ్చార్జ్

ప్రజాశక్తి-చీరాల

మాజీ ఎమ్మెల్యే, వైసిపి పర్చూరు నియోజకవర్గ ఇన్చార్జ్ ఆమంచి కష్ణమోహన్ సోమవారం రాత్రి పాము కాటుక గురికాగా ప్రథమ చికిత్స అనంతరం విజయవాడ మణిపాల్ హాస్పిటల్‌కు తరలించిన సంగతి పాఠకులకు తెలిసిందే. అయితే ఆమంచి ఆరోగ్యం పూర్తిగా మెరుగుపడి కొలుకోవటంతో మంగళవారం మధ్యాహ్నం మణిపాల్ హాస్పిటల్ వైద్యులు డిశ్చార్జ్ చేశారు. డిశ్చార్జ్ అయిన ఆమంచి కుటుంబ సభ్యులతో కలిసి పందిళ్ళపల్లిలోని ఆయన స్వగ్రహానికి చేరుకున్నారు. ఈ నేపథ్యంలో ఆమంచి పూర్తిగా కోలుకొని ఇంటికి వచ్చాడన్న సంగతి తెలుసుకున్న ఆమంచి ముఖ్య నేతలు ఇంటి వద్దకు చేరుకొని పరామర్శించినట్లు తెలిసింది. అయితే తన ఆరోగ్యం పూర్తిగా నయం అయిందని, తన అనుచరులు ఎవరు కంగారు పడవద్దని, ధైర్యంగా ఉండాలంటూ తన అత్యంత సన్నిహితుల ద్వారా ఆయన వర్గీయులకు సమాచారాన్ని అందించారు. ఆమంచి పూర్తిగా ఆరోగ్యంగా ఉండి హాస్పటల్ నుండి డిశ్చార్జి కావడంతో ఆయన కుటుంబసభ్యులు, వర్గీయులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.

తహశీల్దారుకు సత్కారం

ప్రజాశక్తి-అద్దంకి

తహసీల్దారుగా బాధ్యతలు చేపట్టి సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా తహశీల్దారు జివి సుబ్బారెడ్డిని ఏపీ ఎస్సీ ఎస్టీ బీసీ అండ్ మైనారిటీస్ ఐక్యవేదిక కమిటీ సభ్యులు మంగళవారం తన ఛాంబర్‌లో దుశ్శాలువ బొకేలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు జ్యోతి రమేష్‌బాబు మాట్లాడుతూ సుబ్బారెడ్డి మృదు స్వభావి అని అన్నారు. గత సంవత్సర కాలం నుంచి చిరునవ్వుతో శాంతంగా, ఓర్పుగా, నేర్పుగా ప్రజలకు సమాధానం చెబుతూ సమస్యలను తక్షణమే పరిష్కరిస్తున్నారని అన్నారు. అన్ని వర్గాల ప్రజలు, నాయకులు, అధికారుల మన్ననలు పొంది మంచివాడిగా పేరు తెచ్చుకున్నారని అన్నారు. ఆయన ఇక్కడి ప్రజలకు ఇలానే సేవలు అందించాలని కోరారు. కార్యక్రమంలో ఐక్యవేదిక సభ్యులు తెలగతోటి రాధాకృష్ణమూర్తి, కొమ్మాలపాటి బుజ్జిబాబు, షేక్ ఖాసీం వలి, రావూరి డేవిడ్ సన్, మందా ఆమోసు, జ్యోతి రోశయ్య తదితరులు పాల్గొన్నారు.

వాలంటీర్‌ను పరామర్శించిన కరణం

ప్రజాశక్తి చీరాల

మండలంలోని ఈపురుపాలెం గ్రామం హరిజనవాడలో గ్రామ వార్డు వాలంటీర్ గా పనిచేస్తున్న దేవరపల్లి సంతోష్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. తన రెండు కిడ్నీలు పాడవడంతో ఇంటికే పరిమితమయ్యాడు. వాలంటీర్ విధులను పూర్తిస్థాయిలో నిర్వహించలేక పోతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న వైసిపి నియోజకవర్గ ఇన్చార్జి కరణం వెంకటేష్ బాబు మంగళవారం వాలంటీర్ కుటుంబాన్ని పరామర్శించారు. వాలంటీర్ సంతోష్ స్వగ్రాహానికి చేరుకొని కుటుంబ సభ్యులతో మాట్లాడారు. వాలంటీర్ ఆరోగ్యం గురించి పూర్తి వివరాలు తెలుసుకున్నారు. ప్రభుత్వం ద్వారా రావాల్సిన రాయితీలను అందించేందుకు కృషి చేస్తానని అన్నారు. అన్ని విధాల ఆదుకుంటానని వాలంటీర్‌కు భరోసా కల్పించారు. ఎలాంటి అవసరం వచ్చిన తన దష్టికి తీసుకురావాలని సూచించారు. అన్ని విధాలుగా అండగా ఉంటానని ఆయన అన్నారు. వీరి వెంట మున్సిపల్ చైర్మన్ శ్రీనివాసరావు దేవరపల్లి కుమార్ బాబు నరేష్ షేక్ మస్తాన్ బుర్ల సాంబశివరావు పలువురు పాల్గొన్నారు.

లోకేష్‌కు 'ఉగ్ర' ఘన స్వాగతం

ప్రజాశక్తి-పిసిపల్లి

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర మంగళవారం సాయంత్రం పిసిపల్లి మండలానికి చేరుకుంది. ఈ సందర్భంగా టిడిపి కనిగిరి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, పారిశ్రామిక వేత్త కోటపాటి జనార్ధన్, టిడిపి మండల అధ్యక్షుడు వేమూరి రామయ్య, మాజీ అధ్యక్షుడు కరణం తిరుపతిరావు ఆధ్వర్యంలో లోకేష్‌కు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం పాలేటి గంగమ్మ అమ్మవారిని దర్శించుకొని పెద అలవలపాడు అంకమ్మ గుడి వద్ద ఏర్పాటు చేసిన బస కేంద్రానికి చేరుకున్నారు. వెంగళా పురం, వడ్డిపాలెం, పెద అలవలపాడులో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సంద ర్భంగా మహిళలు తమ సమస్య లను లోకేష్‌కు విన్నవించు కున్నారు. దారి పొడవున మహి ళలు, చంటిపిల్లలతో వచ్చి స్వాగతం పలికారు. చిన్నారులను లోకేష్ ఎత్తుకొని ముద్దులాడారు. పాదయాత్ర ప్రారంభం నుంచి పెద అలవలపాడు వరకూ ఏర్పాటు



లోకేష్‌కు స్వాగతం పలుకుతున్న మాజీ ఎమ్మెల్యే ఉగ్ర

నిమ్మకాయల గజమాలతో లోకేష్‌కు స్వాగతం

చేసిన ఫ్లెక్సీలు, బ్యానర్లతో పసుపు మయ మైంది పువ్వాడి నాగరాజు ఏర్పాటు చేసిన యువగళం జెండాలు రాత్రి విద్యుత్ దీపాల వెలుగులో పూలచెట్ల లాగే దర్శనమిచ్చాయి. పాద యాత్రలో పరుచూరి ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవి, కొండపి ఎమ్మెల్యే డాక్టర్ డోలా బాల వీరాంజనేయ స్వామి, టిడిపి జిల్లా అధ్యక్షుడు నూకసాని బాలాజీ, ఒంగోలు మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్, టిడిపి యువ నాయకుడు దామచర్ల సత్య, గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి, దర్శి మాజీ ఎమ్మెల్యే నారపశెట్టి పాపారావు, టిడిపి యర్రగొండపాలెం నియోజక వర్గ ఇన్‌ఛార్జి గూడూరి ఎరీక్షన్‌బాబు, కందుకూరు నియో జక వర్గ ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు, తెలుగు యువత అధ్యక్షుడు ఏనుగంటి నాగేంద్రబాబు, ఉపా ధ్యక్షుడు కసిరెడ్డి ఓబుల్‌రెడ్డి, నాయకులు కసిరెడ్డి హనుమారెడ్డి, కె.వీరయ్య, నేరేడుపల్లి సర్పంచి పల్లా మల్లికార్జున పాల్గొన్నారు.

పిసిపల్లి నుంచి భారీ ర్యాలీ

లోకేష్ యువగళం పాదయాత్రకు స్వాగతం పలికేందుకు పిసిపల్లి భారీ సంఖ్యలో వాహనాలతో ర్యాలీగా పాలేగంగమ్మ గుడి వద్దకు చేరుకున్నారు. అక్కడి నుంచి లోకేష్ వెంట పాదయాత్రలో పాల్గొన్నారు.

పాదయాత్రలో పాల్గొన్న ప్రజలు

పేదరికం లేని సమాజమే లక్ష్యం

మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్

ప్రజాశక్తి-త్రిపురాంతకం

పేదరికం లేని సమాజమే జగనన్న లక్ష్యమని రాష్ట్ర పురపాలక, పట్టణాభివద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ పేర్కొన్నారు. మండల పరిధిలోని జి.ఉమ్మడివరం గ్రామంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సురేష్ ఇంటింటికీ వెళ్లి అభివద్ధి, సంక్షేమ పథకాల అమలు తీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివద్ధి చెందేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నిరంతరం కషి చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో పారిశ్రామిక అభివద్ధితో పాటు, ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి పని చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో అమలవుతున్న ప్రతి పథకాన్ని వాలంటీర్ల ద్వారా ప్రజలకు వారి ఇంటి వద్దనే అందించటం హర్షణీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కోట్ల సుబ్బారెడ్డి, జడ్‌పిటిసి మాకం జాన్‌పాల్, మాజీ ఎంపిపి ఆళ్ల ఆంజనేయరెడ్డి, వైసిపి

గడపగడపకూలో మంత్రి సురేష్

మండల కన్వీనర్ సింగారెడ్డి పోలిరెడ్డి, తహశీల్దారు కిరణ్, వైసిపి నాయకులు, అధికారులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

నాగులుప్పలపాడు : సమస్యల పరిష్కారం కోసమే గడపగడపకూ మనప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే టిజెఆర్. సుధాకర్‌బాబు తెలిపారు. నాగులుప్పలపాడు మండలం నిడమానూరు పంచాయతీ పరిధిలోని హనమా పురం, కావూరివారి పాలెం గ్రామాల్లో గడప గడపకూ మనప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గడప గడపకూ తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. తొలుత హను మాపురంలో ఎమ్మెల్యేను గుర్రంపై ఎక్కించి ఊరేగించారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ మారెళ్ళ బంగారుబాబు, పి.శ్రీమన్నారాయణ, పరంధామి రెడ్డి, కూనం పూర్ణచంద్రరావు, బి.హరిబాబు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పొదిలి : ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి పెద్ద పీటవేస్తుందని ఎమ్మెల్యే కుందురు నాగార్జున రెడ్డి తెలిపారు. మండల పరిధిలోని మల్లవరంలో గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో వైసిపి మండల కన్వీనర్ దుగ్గెంపూడి శ్రీనివాస రెడ్డి, సర్పంచి రెడ్డిబోయిన సుబ్బయ్య, కంభం మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాస రెడ్డి, వైసిపి రాష్ట్ర కార్యదర్శి సానికొమ్ము శ్రీనివాస రెడ్డి, గొలమారి రమణా రెడ్డి, ఎఎంసి మాజీ చైర్మన్ గుజ్జుల రమణా రెడ్డి, నగర పంచాయతీ వైసిపి అధ్యక్షురాలు ఎస్‌కె.నూర్జాహాన్ బేగం, వైసిపి నాయకులు పులగొర్ల శ్రీనివాసులు, శ్రీనివాస రెడ్డి, జువ్వలేరు సర్పంచి శనగల సుధాకర్ రెడ్డి, రాములవీడు శ్రీనివాస రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



గడపగడపకూలో ఎమ్మెల్యే నాగార్జున రెడ్డి

తహశీల్దారు కార్యాలయం వద్ద ధర్నా

ప్రజాశక్తి- గిద్దలూరు రూరల్

గిద్దలూరులో ప్రభుత్వ జూనియర్ ,డిగ్రీ కాలేజీ ఏర్పాటు చేయాలని కోరుతూ ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో తహ శీల్దారు కార్యాల యం వద్ద మంగళవారం ధర్నా నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఎస్‌ఎఫ్‌ఐ పట్టణ అధ్యక్షుడు టి. నారాయణ మాటా ్లడుతూ గిద్దలూరులో ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కాలేజీ లేకపోవడంతో పేద విద్యార్థులు చదువుకు దూరం అవుతు న్నారన్నారు. ప్రభుత్వ కళాశాలలు లేక పోవ డంతో ప్రైవేటు కాలేజీల యాజమాన్యం యూనివర్సిటీ బోర్డు కన్నా అధిక ఫీజులు వసూలు చేస్తున్నట్లు తెలిపారు. దీంతో విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురవు తున్నట్లు తెలిపారు. అనంతరం డిప్యూటీ తహశీల్దారుకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ పట్టణ ఉపాధ్యక్షుడు డి. కార్తీక్ ,నాయకులు ఎ. వెంకటేష్,జి.జనవీన్, షేక్ రహీం బాషా తదితరులు పాల్గొన్నారు.

ధర్నా నిర్వహిస్తున్న ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు.

బస్సు సౌకర్యం కల్పించాలని వినతి

ప్రజాశక్తి-మార్కాపురం

విద్యార్థుల సౌకర్యార్థం మండల పరిధిలోని బోడపాడు గ్రామం నుంచి మార్కాపురం పట్టణానికి ఆర్‌టిసి బస్సు నడపాలని కోరుతూ విద్యార్థులు సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బాలికలు మాట్లాడుతూ తమ గ్రామం నుంచి 40 మందికి పైగా మార్కాపురం పట్టణంలోని ఉన్నత పాఠశాల్లో చదువుకునేందుకు రావాల్సి వస్తోందన్నారు. తమ గ్రామంలో పదవ తరగతి వరకు లేనందున మార్కాపురం రావడం తప్పడం లేదన్నారు. తామంతా ఆర్‌టిసి బస్సు పాస్‌లు తీసుకున్నట్లు తెలిపారు. ఆర్‌టిసి అధికారులు బస్సు నడపడం లేదన్నారు. దీంతో పాఠశాలకు వెళ్లేందుకు ఆటోలో ప్రయాణిం చాలన్నారు. అందు కోసం ఒక్కొక్కరికి రోజుకు రూ. 40 ఖర్చు చేయాల్సి వస్తోందన్నారు. తామంతా పేద, వ్యవసాయ కుటుంబాలకు చెందిన వారమని తెలిపారు. ఆర్థిక ఇబ్బందులతో తమ తల్లిదండ్రులు చదువులు మానుకోవాలని తమను ఒత్తిడి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం సబ్ కలెక్టర్ సేతు మాధవన్‌ను వినతిపత్రం అందించారు.

సబ్‌కలెక్టర్‌కు వినతి పత్రం అందజేస్తున్న బాలికలు